

www.vibharenews.com

# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY

ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్లగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
ఆవుల విజయభాస్కర రెడ్డి
ఆళ్లగడ్డ
9440232308,9494498787

PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి శనివారం 18-03-2023 సంపుటి : 04 సంచిక : 178 పేజీలు : 4 వెల : రూ 3-00

# రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇవ్వండి



## రాష్ట్రవిభజన సమస్యలు పరిష్కరించండి
## రూ.36,625 కోట్ల పెండింగ్ బకాయిలు విడుదల చేయండి
## పోలవరానికి తగిన సహకారం అందించండి
## ప్రధానమంత్రి మోదీకి ఏపీ సీఎం జగన్ వినతి
## ప్రధాని మోదీతో సీఎం జగన్ భేటీ

అమరావతి, మార్చి17: ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ఏపీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భేటీ అయ్యారు. పార్లమెంటు ఆవరణలోని ప్రధాని కార్యాలయంలో సమావేశమయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై ప్రధానితో చర్చించారు. సీఎం జగన్‌కు కేంద్రమంత్రి పీయూష్ గోయల్ స్వాగతం పలికారు. పార్టీ కార్యాలయంలో ఎంపీలతో సీఎం జగన్ సమావేశమయ్యారు. మేరకు విజ్ఞాపన పత్రం అందించారు సీఎం జగన్. రాష్ట్ర విభజన జరిగి 9 సంవత్సరాలు కావొస్తోంది. ఇప్పటివరకూ రాష్ట్రానికి నెరవేర్చాల్సిన అనేక అంశాలు ఇంకా పెండింగులోనే ఉన్నాయి. ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు సంబంధించిన చాలా ద్వైపాక్షిక అంశాలు పరిష్కారానికి నోచుకోలేదు. వీటిపై వెంటనే దృష్టిసారించమని కోరుతున్నాను. గతంలో నేను ప్రస్తావించిన ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో పేర్కొన్న అంశాలపై కేంద్రం ఆర్థికశాఖ కార్యదర్శి నేతృత్వంలో ఒక కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ ఇప్పటికే పలు దఫాలుగా చర్చలు జరిపి కొంత పురోగతి సాధించింది. కీలక అంశాలన్నీ ఇంకా పెండింగులోనే ఉన్నాయన్న విషయాన్ని మీ దృష్టికి తీసుకొస్తున్నాను. 2014-15 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రిసోర్స్ గ్యాప్ ఫండింగ్ కింద రూ.36,625 కోట్ల రూపాయలు పెండింగులో ఉన్నాయి. రిసోర్స్ గ్యాప్ ఫండింగ్ చేస్తామంటూ పార్లమెంటు సాక్షిగా కేంద్రం ప్రభుత్వం చెప్పింది. ఈ నిధులను వెంటనే విడుదలచేయాల్సిందిగా, సంబంధిత శాఖలకు తగిన ఆదేశాలు ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను. గతంలో ఉన్న ప్రభుత్వం పరిమితికి మించి రుణాలు వాడిందన్న కారణంతో ఇప్పుడు రాష్ట్ర రుణాల పరిమితులపై ఆంక్షలు విధించారు. ఈ ప్రభుత్వం తప్పు లేకపోయినప్పటికీ నిబంధనలు ప్రకారం ఇచ్చిన రుణ పరిమితిని కూడా తగ్గించారు. 2021-22లో రూ.42,472 కోట్ల రుణపరిమితి కల్పించి, తదుపరి కాలంలో రూ.17,923 కోట్లు తగ్గించారు. కోవిడ్ మహమ్మారి సృష్టించిన ఆర్థిక విపత్తు సమయంలో కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ విషయంలో జోక్యంచేసుకుని సానుకూల నిర్ణయం తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. పోలవరం ప్రాజెక్టు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత సంకల్పంతో ముందుకు సాగుతోంది. ఆంధ్రప్రదేశ్ ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చేదిశగా ప్రాజెక్టు నిర్మాణాన్ని సాగిస్తోంది. ఈ ప్రాజెక్టు విషయంలో కేంద్రం ప్రభుత్వం తగిన సహకారం అందిస్తే కొద్దికాలంలోనే ఇది వాస్తవరూపంలోకి వస్తుంది. ఫలితాలు ప్రజలకు అందుతాయి. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం తాను సొంతంగా సొంత ఖజానానుంచి రూ.2600.74 కోట్ల రూపాయలు ఖర్చుచేసింది. గడచిన రెండు సంవత్సరాలుగా ఇవి పెండింగ్‌లో ఉన్నాయి. ఈ బకాయిలను వెంటనే చెల్లించాల్సిందిగా తగిన ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నాను. పోలవరం ప్రాజెక్టు అంచనాలను టెక్నికల్ అడ్వయిజరీ కమిటీ రూ. 55,548 కోట్లుగా నిర్ధారించింది. వెంటనే దీనికి ఆమోదం తెలపాల్సిందిగా కోరుతున్నారు. తాగునీటి సరఫరా అంశాన్నికూడా పోలవరం ప్రాజెక్టులో భాగంగా చూడాలని, ప్రాజెక్టు నిర్మాణంలో కాంపొనెంట్ వారీగా నిబంధనలను సడలించాలని విజ్ఞప్తిచేస్తున్నాను. పోలవరం ప్రాజెక్టు ముంపు బాధితులకు వీలైనంత త్వరగా పరిహారం ఇవ్వాలని విజ్ఞప్తిచేస్తున్నాను. ఆలస్యం అవుతున్న కొద్దీ ప్రాజెక్టు వ్యయం పెరిగిపోతుందనే విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. డీబీటీ పద్ధతిలో ముంపు బాధితులకు ఈ సహాయం అందిస్తే జాప్యాన్ని నివారించవచ్చు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని మరింత వేగవంతంగా ముందుకు తీసుకెళ్లడానికి అడహాక్‌గా రూ.10వేల కోట్లు మంజూరుచేయాలని కోరుతున్నాను. తెలంగాణ డిస్కంల నుంచి ఏపీ జెన్కోకు రావాల్సిన బకాయిలు అలానే ఉన్నాయి. 2014 జూన్ నుంచి 2017 జూన్ వరకూ సరఫరాచేసిన విద్యుత్తుకు సంబంధించి రూ.7,058 కోట్లు రావాల్సి ఉంది. వీటిని వెంటనే ఇప్పించాల్సిందిగా కోరుతున్నాను. జాతీయ ఆహార భద్రతా చట్టం కింద లబ్ధిదారుల ఎంపికలో హేతుబద్ధత పాటించకపోవడం వల్ల రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతోంది. దీనివల్ల పీఎంజీకేఏవై కార్యక్రమం కిందకు రాని, 56లక్షల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వమే సొంతంగా రేషన్ ఇస్తోంది. దాదాపు రూ.5,527 కోట్ల భారాన్ని మోయాల్సి వస్తోంది. ఈ విషయంలోఆంధ్రప్రదేశ్ చేసిన విజ్ఞప్తి సరైనదేనని నీతి ఆయోగ్ కూడా నిర్ణయించిన నేపథ్యంలో తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# నాయీ బ్రాహ్మణులకు ఏపీ సర్కార్ గుడ్ న్యూస్..




అమరావతి: దేవదాయ శాఖ పరిధిలోని వివిధ ఆలయాల కేశ ఖండనశాలల్లో విధులు నిర్వహించే నాయీ బ్రాహ్మణులకు నెలకు కనీసం రూ.20 వేల ఆదాయాన్ని వర్తింపజేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.కేశ ఖండనశాలల్లో తలనీలాల కార్యక్రమం కనీసం వంద రోజులు కొనసాగే ఆలయాలలో ఇది వర్తిస్తుందని దేవదాయ శాఖ ప్రధాన కార్యదర్శి (ఎఫ్ఏసీ) హరిజవహర్‌లాల్ ఆదేశాలు జారీ చేశారు.భక్తులు తలనీలాలు సమర్పించే టిక్కెట్ ధరను రూ.40కి పెంచి ఆ మొత్తాన్ని సంబంధిత నాయీ బ్రాహ్మణులకే అందజేస్తారు. రద్దీ సమయాల్లో టికెట్ల విక్రయాల ద్వారా లభించే ఆదాయం రూ.20 వేల కంటే ఎక్కువగా ఉంటే అది కూడా మొత్తం సంబంధిత నాయీ బ్రాహ్మణులకే చెల్లిస్తారు.ఒకవేళ తగినంత డిమాండ్ లేక టికెట్ల అమ్మకం ద్వారా రూ. 20 వేల కంటే తక్కువ ఆదాయం లభిస్తే తలనీలాలు విక్రయాల ద్వారా సమకూరే మొత్తం నుంచి ఆమేరకు చెల్లించాలని నిర్ణయించారు. టికెట్టు ధర రూ.40కి పెంచడం ద్వారా కేశఖండన శాలలు వంద రోజుల లోపు పనిచేసే ఆలయాలలో సైతం నాయీ బ్రాహ్మణులు అదనపు ఆదాయం పొందే అవకాశం ఉంటుందని దేవదాయ శాఖ వర్గాలు తెలిపాయి.టీడీపీ అధికారంలో ఉండగా తమకు కనీస ఆదాయం వర్తింపజేయాలని కోరుతూ సచివాలయానికి వచ్చిన నాయీ బ్రాహ్మణులను తోకలు కత్తిరిస్తానంటూ చంద్రబాబు బెదిరించారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి రాగానే న్యాయం చేస్తామని నాడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఆ మాట ప్రకారం తాజాగా జీవో విడుదలైంది.నాయీ బ్రాహ్మణులకు సీఎం జగన్ ప్రభుత్వం దేశ చరిత్రలోనే అరుదైన గౌరవాన్ని కల్పించిందని ఉప ముఖ్యమంత్రి (దేవదాయ శాఖ) కొట్టు సత్యనారాయణ పేర్కొన్నారు. దేవదాయ శాఖ పరిధిలోని ఆలయాల ట్రస్టు బోర్డులో నాయీ బ్రాహ్మణ సామాజిక వర్గం నుంచి ఒకరికి తప్పనిసరిగా స్థానం కల్పించాలని ఆర్డినెన్స్ జారీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు.

# బీజేపీపై ఖర్గే ఫైర్

న్యూఢిల్లీ, మార్చి 17, 'జాతీయ వ్యతిరేక టూల్ కిట్'లో రాహుల్ గాంధీది శాశ్వత భాగస్వామ్యం అంటూ బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విరుచుకుపడ్డారు. బీజేపీనే దేశ వ్యతిరేకుల పార్టీ అని, వారు భారతస్వాతంత్ర్య ఉద్యమంలో ఎన్నడూ పాల్గొనలేదని ఆయన అన్నారు. బ్రిటిష్ వారి కోసం పని చేశారని దుయ్యబట్టారు. ఇంత చేసినవారు ఇతరులను దేశ వ్యతిరేకులుగా పిలుస్తున్నారంటూ వ్యాఖ్యానించారు.బీజేపీ పార్టీ సమస్యల నుంచి తప్పించుకోవడానికి ఇలా చేస్తోందని, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, ప్రజాస్వామ్యం గురించి చర్చించే రాహుల్ గాంధీ వంటి వారు దేశవ్యతిరేకులా..? అని ప్రశ్నించారు. జేపీ నడ్డా చేసిన ప్రకటనను ఖండిస్తున్నట్లు ఆయన అన్నారు, రాహుల్ గాంధీయూకే పర్యటనలో చేసిన వ్యాఖ్యలపై క్షమాపణలు చెప్పే ప్రసక్తే లేదిన మరోసారి స్పష్టం చేశారు ఖర్గే. రాహుల్ గాంధీని చూసి బీజేపీ భయపడిపోతుందని, అందుకే పార్లమెంట్ లో ఆయనకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని అన్నారు. నిజానికి ప్రధాని నరేంద్ర మోదీనే చాలా సార్లు విదేశాల్లో దేశాన్ని అవమానించారని అన్నారు.ప్రదాని నరేంద్రమోదీ ఆరేడు దేశాల్లో పర్యటించే సందర్భంలో మాట్లాడుతూ.. వ్యాపారులు, ప్రజలు భారత్ లో పుట్టి ఏం పాపం చేశారు అని అంటున్నారని అన్నారని, ముందుగా మోదీనే దేశానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఇటీవల యూకే పర్యటనలో భాగంగా లండన్ లోని కేంబ్రిడ్జ్ యూనివర్సిటీలో రాహుల్ గాంధీ ప్రసంగించారు. భారతదేశంలో ప్రజాస్వామ్యం, న్యాయవ్యవస్థ, మీడియా దాడులకు గురవుతున్నాయంటూ వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై రాహుల్ గాంధీ క్షమాపణలు చెప్పాలంటూ బీజేపీ డిమాండ్ చేస్తుండగా, హిండన్ వ్యవహారంలో అదానీపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ విచారణకు విపక్షాలు పట్టుబడుతున్నాయి.

# టీడీపీకి ఊపిరి ఇచ్చిన ఎమ్మెల్సీ ఎన్నికలు



విశాఖపట్టణం, మార్చి 17, ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన మూడు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఓటర్లు గట్టి షాక్ ఇచ్చారు. తిరుగులేని విజయాలు సాధిస్తామని ఆ పార్టీ నేతలు ఆశలు పెట్టుకున్నారు. అయితే ఉత్తరాంధ్ర, తూర్పు రాయలసీమ పట్టభద్రుల నియోజకకర్గాల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు అందనంత మెజార్టీతో ముందంజలో ఉన్నారు. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల

## విశాఖ, రాయలసీమల్లో భారీ ఆధిక్యం

నియోజకవర్గంలో వైఎస్ఆర్‌సీపీ అభ్యర్థి లీడ్‌లోఉ న్నప్పటికీ అదిచాలా స్వల్పం. ద్వితీయ ప్రాధాన్య ఓట్లు ఇక్కడ కీలకం కానున్నాయి. ఉత్తరాంధ్రలో టీడీపీ భారీ ఆధిక్యం ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ హవా కొనసాగుతోంది. వరుసగా నాలుగు రౌండ్లలో టీడీపీ అభ్యర్థి వేపాడ చిరంజీవి రావు ఆధిక్యంలో ఉన్నారు. ప్రస్తుతం ఐదో రౌండ్ కౌంటింగ్ ప్రారంభమైంది. అన్ని రౌండ్లలోనూ టీడీపీ అభ్యర్థి ఆధిక్యంలో ఉన్నారు. ఇప్పటి వరకూ ఏడు రౌండ్ల ఫలితాలు వెలువడ్డాయి. టీడీపీ అభ్యర్థి వేపాడ చిరంజీవికి ఏడు రౌండ్ల మీద 26,358 ఓట్ల ఆధిక్యతో ఉన్నారు. మొత్తం పోలైన ఓట్లలో తెలుగుదేశం పార్టీకి 80,762 ఓట్లు పోల్ అయ్యాయి. వైఎస్ఆర్‌సీపీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ కు 54,404 ఓట్లు, పీడీఎఫ్ అభ్యర్థి కోరాడ రమాప్రభకు 33464 ఓట్లు పోల్ అయ్యాయి. ఇక సిట్టింగ్ ఎమ్మెల్సీ, బీజేపీ అభ్యర్థి పీవీఎన్ మాధవ్ కు అతి తక్కువగా 8988 ఓట్లు మాత్రమే పోల్ అయ్యాయి. అటు తూర్పు రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ ఆధిక్యం కొనసాగుతోంది. 6వ రౌండ్ ముగిసే సరికి టీడీపీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్‌కు 28000 ఓట్ల ఆధిక్యం లభించింది. మొత్తం పోలైన ఓ?టలలో టీడీపీకి 69,910 ఓట్లు పోల్ అయ్యాయి. వైసీపీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డికి 46,632 ఓట్లు వచ్చాయి. పీడీఎఫ్ అభ్యర్థికి 30,116, బీజేపీ అభ్యర్థికి 7,112 ఓట్లు లభించాయి.మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో తెలుగుదేశం అభ్యర్థికి భారీ ఆధిక్యత లభిస్తోంది. మొత్తం 2.70లక్షల ఓట్లు పోలయ్యాయి. ఒక్కోరౌండ్‌కు 40వేల ఓట్ల లెక్కింపు ఉంటుంది. అందులో ప్రతీరౌండ్‌లోనూ దాదాపు మూడువేల ఇన్వాలిడ్ ఓట్లు వస్తున్నాయి. మొత్తం ఏడు రౌండ్లలో ఓట్ల లెక్కింపు జరుగనుంది. ఈ క్రమంలో మొదటి ప్రాధాన్యత ఓట్లలోనే శ్రీకాంత్ గెలుపొందే అవకాశాలు కనిపిస్తున్నాయని భావిస్తున్నారు. పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ హోరాహోరీ సాగుతోంది. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్ఆర్‌సీపీ అభ్యర్థి స్వల్ప ఆధిక్యలో కొనసాగుతున్నారు. ఆరో రౌండ్ తర్వాత వైఎస్ఆర్‌సీపీ ఆభ్యర్థికి పధ్నాలుగు వందల ఓట్ల మెజార్టీ ఉంది. కౌంటింగ్‌లో 10 నుంచి 11 రౌండ్లు కొనసాగనున్నాయి.ఈ స్థానంలో ద్వితీయ ప్రాధాన్య ఓట్లతో విజేత ఎవరో తెలిసే అవకాశంఉంది.ఆరో రౌండ్‌లో టీడీపీ అభ్యర్థికి 150కిపైగా ఓట్ల మెజార్టీ లభించింది. ఈ స్థానం ఫలితం శనివరం ఉదయానికి వెల్లడించే అవకాశం ఉంది.

## కేంద్ర మంత్రి అమిత్ షాతో ముగిసిన సీఎం జగన్ భేటీ

న్యూఢిల్లీ: కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి భేటీ ముగిసింది. సీఎం జగన్ ఢిల్లీ పర్యటనలో భాగంగా ఈరోజు మధ్యాహ్నం(శుక్రవారం) అమిత్ షాతో సీఎం జగన్ భేటీ అయ్యారు.అమిత్ షాతో జరిగిన సమావేశంలో రాష్ట్రానికి సంబంధించిన కీలక అంశాలపై చర్చించినట్టుగా తెలుస్తోంది.అంతకుముందు ప్రధాని నరేంద్ర మోదీతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం భేటీ అయ్యారు. పార్లమెంటులోని ప్రధాన మంత్రి కార్యాలయంలో సమావేశమైన సీఎం.. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై ప్రధానితో చర్చించారు. ఈ మేరకు సీఎం విజ్ఞాపన పత్రం అందించారు.

## నష్టపోయిన రైతుల జాబితా తయారు చేస్తాం

నందికొట్కూరు మిడ్తూర్ మండలం నందు గురువారం కురిసిన అకాల వర్షానికి తలముడిపి, రోళ్లపాడు,అలగనూరు, జలకనూరు, మిడ్తూర్, చేరుకుచెర్ల, గ్రామాలలో వర్షానికి మొక్కజొన్న, మినుము, ఎండుమిర్చి, పంటలు మరియు బొప్పాయి అరటి తోటలకి కూడా నష్టము వాటిల్లింది రైతుల జాబితాను తయారు చేస్తామని ఏడిఏ విజయ శేఖర్ శుక్రవారం తెలిపారు. ఈ ఈ సందర్భంగా మండలం నందు దెబ్బతిన్న గ్రామాలలో , మండల వ్యవసాయ అధికారి .పీరు నాయక్ గారు,జిల్లా మరియు మండల ఉద్యాన వ్యవసాయ అధికార్లు అలాగే జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ వి.భరత్ కుమార్ రెడ్డి నష్టపోయిన పంటలను పరిశీలించడం జరిగింది అలాగే రైతులు గ్రామాల్లో ఉన్నటువంటి వ్యవసాయ సహాయకులు గ్రామాల్లో పర్యటించి ప్రాతమిక సర్వే చేయడం జరిగింది తెలిపారు అలాగే ఈ విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి రైతులకు న్యాయం జరిగేలా చూస్తామని అదికారులు రైతులకు మనోధైర్యాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు

# టీడీపీలో జోష్..వైసీపీ పరేషాన్ ...23న ఏం జరగనుంది...?

అమరావతి మార్చ్ 17 ఏపీలో మరో సారి 23 నంబర్ కి ఎక్కడ లేని ప్రాధాన్యత ఏర్పడబోతోంది. 2019లో మే 23న ఎన్నికల ఫలితాలు వచ్చాయి. వైసీపీకి 151 సీట్లు దక్కాయి. టీడీపీకి కేవలం 23 సీట్లు మాత్రమే లభించాయి. దాన్ని చూసిన జగన్ తనదైన శైలిలో నిండు అసెంబ్లీలో విశ్లేషించారు. మీకు దేవుడు ఇచ్చిన తీర్పు ఇది అంటూ చంద్రబాబు ఎదురుగానే నిండు సభలో చెప్పాల్సింది చెప్పేశారు.ఇపుడు మరో 23 వస్తోంది. అదే మార్చి 23. ఆ రోజున ఏమి జరగనుంది అంటే ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ ఎన్నికలు. ఏపీ శాసనమండలిలో ఈ కోటా కింద ఏడు సీట్లు ఖాళీ అవబోతున్నాయి. వాటిని భర్తీ చేయడానికి నిర్వహించే ఈ ఎన్నికలో అధికార పక్షమైన వైసీపీ మొత్తం ఏడుగురు ఎమ్మెల్సీ అభ్యర్ధులను ప్రకటించేసింది. తమవే ఆ సీట్లు అనుకుంది. పోటీ ఉండదని ఏకగ్రీవం అని కూడా భావించింది.అయితే టీడీపీ చివరి నిముషంలో ఇచ్చిన బిగ్ ట్విస్ట్ మూలంగా ఇపుడు ఎన్నిక జరుగుతోంది. పంచుమర్తి అనూరాధ అనే బీసీ మహిళతో టీడీపీ నామినేషన్ దాఖలు చేయించింది. నిజానికి లెక్క ప్రకారం చూస్తే ఈ సీటు టీడీపీకి దక్కాల్సిందే. ఆ పార్టీకి 23 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. కానీ టీడీపీ నుంచి నలుగురు ఎమ్మెల్యేలు వైసీపీ వైపు రావడంతో ఆ సంఖ్య 19కి పడిపోయింది.అలా టీడీపీకి పోటీ చేసే సంఖ్యాబలం లేదు అని భావించడంతోనే చొరవ చేసి మరీ వైసీపీ ఏడుగురినీ బీ ఫారాలు ఇచ్చి మరీ నిలబెట్టేసింది. ఇపుడు చూస్తే చంద్రబాబు రాజకీయ చాణక్యంతో ఎన్నికలకు తెర లేచింది. అసెంబ్లీలో చూస్తే వైసీపీకి 151 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. నలుగురు టీడీపీ ఎమ్మెల్యేల మద్దతు ఒక జనసేన ఎమ్మెల్యే సపోర్ట్ ఉన్నాయి. ఇలా 156 మంది వైసీపీ వైపు ఉన్నట్లుగా లెక్క అయితే తేలుతోంది.కానీ ఇందులో నుంచి రెబెల్ ఎమ్మెల్యేలు అయిన కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డిని ఆనం రామనారాయణరెడ్డిని లెక్క నుంచి పక్కన పెట్టాలని అంటున్నారు. అదే జరిగితే వైసీపీకి ఇద్దరు ఎమ్మెల్యేల కొరత ఏర్పడుతుంది. అదే విధంగా మరో ఇద్దరు ఎమ్మెల్యేలు అసంతృప్తిగా ఉన్నారని టాక్ నడుస్తోంది. అంటే ఏ నలుగురు ఎమ్మెల్యేలను టీడీపీ నుంచి తెచ్చారో ఆ నలుగురు సరిగ్గా వెళ్ళి టీడీపీకి చివరి నిముషంలో మద్దతు ఇస్తే చాలు వైసీపీ నిలబెట్టిన ఏడవ ఎమ్మెల్సీ అభ్యర్థి పరాజయం బాట పడతారు.ఇక పట్టిందల్లా బంగారం అని నాలుగేళ్ళుగా బిందాస్ గా ఉన్న వైసీపీకి తాజాగా జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఫలితాలు కళ్ళు తెరిపించాయని అంటున్నారు. దాంతో అతి ధీమాకు పోతే పరువు పోతుందన్న కలవరంతో ఇపుడు వైసీపీ అలెర్ట్ అయింది అని అంటున్నారు. తమ వైపున ఉన్న ఎమ్మెల్యేలు అందరితోనూ ఈ నెల 23కి ముందే మాక్ ఓటింగ్ నిర్వహించి మరీ తమ బలం ఎంతో పూర్తిగా బేరీజు వేసుకోవడమే కాకుండా ఎప్పటికపుడు చెక్ చేసుకుంటూ అసలు ఓటింగ్ కి వెళ్ళాలని చూస్తున్నారు.గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో పరాభవం ఒక ఎత్తు అయితే ఎమ్మెల్యే కోటాలో నిలబెట్టిన ఏడుగురు ఎమ్మెల్సీలలో ఒకరు కనుక ఓడిపోతే అది మరింత దెబ్బ అవుతుందని పైగా బాబు చాణక్యం గెలిచి సవాల్ చేసే సీన్ వస్తుందని వైసీపీలో కలవరం అయితే మొదలైంది. మరి ఈ నెల 23న ఏమి జరుగుతుందో చూడాలి.

# సంపాదకీయం

శనివారం 18-03-2023

## డేంజర్ ఎయిర్....

ప్రపంచవ్యాప్తంగా వాయు నాణ్యతలో భారత్ చివరి నుంచి 8వ స్థానంలో ఉంది. 131 దేశాల్లో 118 దేశాలు అంటే 90 శాతానికి పైగా ప్రపంచ ఆరోగ్య సంస్థ వాయు నాణ్యత ప్రమాణాల కన్నా చాలా దిగువన ఉన్నాయి.వాయు కాలుష్య సూచి 2022 లో భారత్ స్థానం ఏమంత మెరుగుపడలేదు. గత సంవత్సరం ఈ ఇండెక్స్ చివరి నుంచి 5 వ స్థానంలో ఉన్న భారత్ 2022 సూచీలో 8వ స్థానానికి మెరుగు పడింది. కాలుష్య భూతం కోరల్లో చిక్కుకుని థాయ్‌లాండ్ విలవిలలాడుతోంది. రోజు రోజుకూ అక్కడ వాయు కాలుష్యం పెరిగిపోయి గాలిలో నాణ్యత తగ్గిపోతోంది. వాయుకాలుష్యం కారణంగా గతవారం అక్కడ దాదాపు 13 లక్షల మంది అస్వస్థతకు గురయ్యారు. వీరిలో రెండు లక్షల మంది ఆస్పత్రుల్లో చేరినట్లు థాయ్‌లాండ్ ఆరోగ్యశాఖ వెల్లడించింది. వాహన కాలుష్యం, పరిశ్రమల నుంచి విడుదలచేసే కర్బన ఉద్గారాలు, పంట వ్యర్థాలు తగలబెట్టడం వల్ల వెలువడే పొగ కారణంగా రాజధాని బ్యాంకాక్‌లో గాలి నాణ్యత దారుణంగా పడిపోయింది. దీంతో పిల్లలు, గర్భిణీ స్త్రీలు బయటకు రావద్దని థాయ్‌లాండ్ ఆరోగ్య శాఖ హెచ్చరించింది. మూడు రోజులుగా బ్యాంకాక్‌లో 50 జిల్లాల్లో పీఎం 2.5 స్థాయిలు నమోదయ్యాయి.. గాలిలో ఉండే అతి సూక్ష్మ ధూళి రేణువులు ఊపిరితిత్తుల ద్వారా రక్తంలో కలిసిపోయి శరీర అవయవాలను దెబ్బతీసే ప్రమాదం ఉంది.. ప్రస్తుతం దేశంలో వాయు కాలుష్యం ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) ప్రమాణాలను దాటిపోయింది. అందుకే ఉద్యోగులు ఇంటి నుంచే పనిచేయాలి.. బయటకు వచ్చేప్పుడు ఎన్95 మాస్కులు ధరించాలని సూచించాం.. పిల్లల ఆరోగ్యంపై ప్రభావం చూపకుండా వారిని ఎక్కువ సమయం బయటకు పంపొద్దని తల్లిదండ్రులను కోరాం.. విద్యా సంస్థలు, పార్కులు వంటి చోట్ల నో డస్ట్ రూమ్ పేరుతో ఎయిర్ ప్యూరిఫైర్లను ఏర్పాటు చేశాం'' అని థాయ్ ఆరోగ్య శాఖ తెలిపింది.ఐఒఎయిర్ అనే స్విట్జర్లాండ్ ఎయిర్ క్వాలిటీ టెక్నాలజీ కంపెనీ ఈ వరల్డ్ ఎయిర్ క్వాలిటీ రిపోర్ట్ ఇండెక్స్ ను రూపొందించింది.2022లో చాడ్, ఇరాక్, పాకిస్తాన్, బహ్రైన్, బంగ్లాదేశ్ లు వాయు కాలుష్యంలో టాప్ 5 గా, అత్యంత కాలుష్యభరిత దేశాలుగా నిలిచాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణాల ప్రకారం వాయు కాలుష్యం 2.5 పీఎం లెవెల్ 5 'ఙ/ఎ3 కన్నా ఎక్కువ ఉండకూడదు. కానీ భారత్ లో ఇది 2022లో 53.3 ?ఙ/ఎ3 గా ఉంది. అంటే సురక్షిత పరిమితి కన్నా దాదాపు 10 రెట్లు ఎక్కువ. 2021లో ఇది 58.1 'ఙ/ఎ3 గా ఉంది. రాజస్తాన్ లోని భివండి భారత్ లోనే అత్యంతకాలుష్యపూరితనగరంగాఉంది. భివండిలో వాయు కాలుష్యంగాఉంది.అలాగే,భారత్‌లోని 60% నగరాల్లో వాయు కాలుష్యం డబ్ల్యూహెచ్ ఓ ప్రమాణాల కన్నా అధికంగా ఉంది. ప్రపంచ్వ్యాప్తంగా ఉన్న నగరాల్లో పాకిస్తాన్ లోని లాహోర్ అత్యంత కాలుష్య భరిత నగరంగా నిలిచింది. ఇక్కడ వాయు కాలుష్యం 97.4 ?ఙ/ఎ3 గా ఉంది.డబ్ల్యూహెచ్ ఓ ప్రమాణాల మేరకు వాయు నాణ్యత ఉన్న దేశాలు ఆస్ట్రేలియా, ఎస్టోనియా, ఫిన్లాండ్, గ్రెనడా, ఐస్లాండ్, న్యూజీలాండ్ మాత్రమే. మినహాయిస్తే మిగతా దేశాలన్నీ డబ్ల్యూహెచ్ ఓ ప్రమాణాలను మించివాయుకాలుష్యంకలిగిఉన్నాయి. ప్రపంచంలోని 10 అత్యంత కాలుష్యభరిత నగరాల్లో 8 ఆసియా ఖండంలోనే ఉన్నాయి. వాటిలో మొదటి స్థానంలో లాహోర్ ఉండగా, వరుసగా రెండు మూడు స్థానాల్లో రాజస్తాన్ లోని భివండి, న్యూఢిల్లీ నిలిచాయి. పాకిస్తాన్ లోని పెషావర్ , భారత్ లోని ధర్బంగ, అసోపూర్, పాట్నా, ఘజియాబాద్ , ధరుహెరా , చాప్రా అత్యంత వాయు కాలుష్య ప్రాంతాలుగా నిలిచాయి

# మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ

### ఎవరికి ఎర్త్... ఎవరికి బెర్త్

విజయవాడ, మార్చి 17,పనితీరు ఆధారంగా ఏపీలో ఇద్దరు, ముగ్గురు మంత్రుల్ని తొలగించి వారి స్థానంలో మరికొందర్ని భర్తీ చేస్తారనే వార్తలు ఏపీ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. పనితీరు ఆధారంగా మంత్రులపై చర్యలు ఉంటాయని క్యాబినెట్ భేటీలో ముఖ్యమంత్రి చెప్పినట్లుగా ప్రచారం జరుగుతోంది.పనితీరు బాగోలేని మంత్రులను తొలగించేందుకు వెనుకాడనని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించినట్లు ప్రచారం జరిగింది. మంగళవారం క్యాబినెట్ సమావేశం ముగిసిన తర్వాత సీఎం జగన్ కీలక వ్యాఖ్యలు చేశారని పని తీరు బాగోలేని వారిపై చర్యలు తప్పవని హెచ్చరించినట్లు కథనాలు వెలువడ్డాయి.సీఎం వ్యాఖ్యలతో ఏపీ క్యాబినెట్‌లో కీలక మార్పులు చోటు చేసుకుంటాయని ఊహాగానాలు మొదలయ్యాయి. మంత్రులు దాడిశెట్టి రాజా, చెల్లుబోయిన వేణుగోపాల్ పేర్లు తెరపైకి వచ్చాయి. వీరితో పాటు మరో మంత్రిని కూడా ఇంటికి పంపుతారని ప్రచారం మొదలైంది. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు ముగిసిన తర్వాత క్యాబినెట్‌లో మార్పులు చేర్పులు ఉంటాయని నేతలు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం ఏపీ క్యాబినెట్‌లో కొన్ని సామాజిక వర్గాకలు ప్రాధాన్యత లేకుండా పోయింది. ప్రధానంగా కమ్మ, క్షత్రియ, బ్రాహ్మణ, వైశ్య వర్గాల నుంచి మంత్రి వర్గంలో ప్రాతినిథ్యం లేదు. రాష్ట్రంలో నియోజక వర్గాల వారీగా ఓటర్ల ప్రభావం, రానున్న ఎన్నికల్లో ఓటింగ్ సరళిని ప్రభావితం చేసే అంశాలపై ముఖ్యమంత్రి జగన్ ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయి నుంచి సమాచారం తెప్పించుకుంటున్నారు.క్షేత్ర స్థాయి సమాచారం ఆధారంగా మంత్రుల స్థానాల్లో మార్పులు చేస్తున్నారా లేకుంటే పనితీరు ఆధారంగా వేటు వేసేందుకు సిద్ధమవుతున్నారా అనేది చర్చనీయాంశంగా మారింది. ఎన్నికల ఏడాది ముందు క్యాబినెట్‌లో మార్పులు చేర్పులు రాజకీయంగా సాధారణమే అయినా ఫలానా వారిపై వేటు పడబోతున్నట్లు వార్తలు వెలువడటం మాత్రం ఖచ్చితంగా వ్యూహాత్మకమేనని చెబుతున్నారు.నిజానికి ఏపీ క్యాబినెట్‌లో ఉన్న మంత్రుల్లో ఒకరిద్దరికి మాత్రమే స్వేచ్ఛగా మాట్లాడే అవకాశం గతంలో ఉండేది. ప్రభుత్వం ఏర్పడిన తొలి క్యాబినెట్‌లో ఉన్న మంత్రుల్లో కొడాలి నాని వంటి వారు మాత్రమే ప్రత్యర్థులపై దూకుడుగా, స్వేచ్ఛగా మాట్లాడేవారు. గత ఏడాది పదవి కోల్పోయాక ఆ స్వేచ్ఛ ఉన్న మంత్రులు క్యాబినెట్‌లో ఒక్కరు కూడా లేకుండా పోయారు.ఏపీ క్యాబినెట్ మంత్రులు, అధికార ప్రతినిధుల్లో ఎవరు ఏమి మాట్లాడాలన్నా ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి అనుమతి రావాల్సిందే. వారి శాఖ పరమైన వ్యవహారాలు తప్ప రాజకీయంగా ఎలాంటి వ్యాఖ్యలు చేయాలన్నా ప్రభుత్వ మీడియా సలహాదారుడి కార్యాలయం నుంచి గ్రీన్ సిగ్నల్ లేకుండా మీడియా ముందుకు రాకూడదనే ఆంక్షలు ఉన్నాయని మంత్రులు అంగీకరిస్తారు. మంత్రులు ఎవరైనా స్వేచ్ఛగా మాట్లాడితే మరుక్షణం వారికి వార్నింగ్ వచ్చేస్తుందని గతంలో మంత్రులుగా పనిచేసిన వారు అంతర్గత సంభాషణల్లో చెప్పుకుని వాపోయేవారు.తాజాగా మళ్లీ పనితీరు ఆధారంగా మంత్రులపై వేటు అనే ప్రచారాలు కూడా వ్యూహాత్మకమేనని, ప్రభుత్వ పెద్దలకు ఏ లెక్కలు క్యాబినెట్ జాబితాను సరి చేయాలనే ఆలోచన వచ్చినా ఎవరో ఒకరిని బలి చేయక తప్పదని చెబుతున్నారు. తాజాగా దాడిశెట్టి రాజా, చెల్లుబోయిన పేర్లు కూడా ఈ కోవలోనే తెరపైకి వచ్చినట్లు తెలుస్తోంది. వారి స్థానంలో తోట త్రిమూర్తులు, మర్రి రాజశేఖర్‌లను క్యాబినెట్‌లోకి తీసుకుంటారని ప్రచారం మొదలైంది.కమ్మ సామాజిక వర్గానికి క్యాబినెట్‌లో ప్రాధాన్యత లేకపోవడం, గోదావరి జిల్లాల్లో కాపుల్ని ప్రభావితం చేయడానికి తోట త్రిమూర్తుల్ని క్యాబినెట్‌లోకి తీసుకున్నా పెద్దగా ఆశ్చర్య పోవాల్సిన పని లేదంటున్నారు. దాడిశెట్టి, చెల్లుబోయినతో పాటు మరొకరి కుర్చీ కిందకు కూడా నీళ్లు వస్తాయని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఆ అదృష్టవంతుడు, అదృష్టవంతురాలు ఎవరనేది ఎమ్మెల్సీ ఎన్నికలు పూర్తయ్యే లోపు బయట వస్తుందంటున్నారు.

# సిక్కోలు వైసీపీలో లుకలుకలు



శ్రీకాకుళం, మార్చి 17, (న్యూస్ పల్స్) శ్రీకాకుళం స్థానిక సంస్థల శాసనమండలి ఎన్నికల్లో వైఎస్ఆర్‌సీపీ అభ్యర్థి నర్తు రామారావు విజయం సాధించారు. స్థానిక సంస్థలకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా 776 ఓటర్లు ఉన్నారు. వీరిలో శ్రీకాకుళం రెవిన్యూ డివిజనులో 233 మంది, పాలకొండలో 149 మంది, టెక్కలిలో 161 మంది, పలాస రెవిన్యూ డివిజనులో 209 మంది మొత్తంగా 752 మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఇందులో వైకాపా అభ్యర్థి నర్తు రామారావుకు 632 ఓట్లు, స్వతంత్ర అభ్యర్థి ఆనెపు రామకృష్ణకు 108 ఓట్లు వచ్చాయి. పదకొండు ఓట్లు చెల్లలేదు. దీంతో వైకాపా అభ్యర్థి నర్తు రామారావు విజయం సాధించినట్లు రిటర్నింగ్ అధికారి ప్రకటిస్తూ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఫారంను అందచేశారు. వైఎస్ఆర్‌సీపీ ఓట్లు కొన్ని చీలి ఇండిపెండెంట్ అభ్యర్థికి పడ్డాయి. సంఖ్యాపరంగా అధికార వైకాపా అభ్యర్థి విజయం సాధించినప్పటికీ ఆ పార్టీకి మాత్రం ఇదే నైతిక ఓటమేనన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. సామాజికవర్గం కోణంలో బరిలో నిలిచిన ఆనెపు రామకృష్ణకు తెలుగుదేశం మద్దతు ప్రకటించినా ఆ పార్టీ ఓట్లు పూర్తి స్థాయిలో ఆయనకు బదిలీ కాలేదు. తమ స్థానిక రాజకీయ ప్రయోజనాలకోసం ఇండిపెండెంట్కు చివర్లో హ్యాండిచ్చారు. ఆమదాలవలస వంటి పలు నియోజకవర్గాల టీడీపీ స్థానిక ప్రతినిధులతో పాటు ఎక్స్ ఆఫీషియో ఓటహక్కు కలిగి ఉన్న రాష్ట్ర, జిల్లా అధ్యక్షులు, శ్రీకాకుళం ఎంపీ, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే వంటి వారు కూడా ఓటింగ్ కు గైర్హాజరయ్యారు. తెలుగుదేశానికి ఉన్న 86 ఓట్లలో ఇవన్నీ తీసేస్తే స్వతంత్ర అభ్యర్థికి ఆ 86 కంటే ఇంకా తక్కువే ఓట్లు పడాలి. కానీ 108 ఓట్లు వచ్చాయంటే అవన్నీ కచ్చితంగా అధికార వైకాపాకు చెందినవేనని అంటున్నారు. తెలుగుదేశం శిబిరం లెక్కల ప్రకారం ఎచ్చెర్లలో వంద శాతం, పాతపట్నం పాక్షికంగా, పలాస- కాశీబుగ్గ మున్సిపాలిటీకి చెందిన టీడీపీ నేతలు ఓటేయడం ద్వారా ఇండిపెండెంట్ అభ్యర్థికి 108 పోలయ్యా యని భావిస్తున్నారు. ఎచ్చెర్లలో కళా వెంకటరావు తనయుడు రామ్మల్లిక్ నాయుడు తమ ఎంపీటీసీలను దగ్గరుండి పోలింగ్ కేంద్రానికి తీసుకెళ్లి ఓట్లు వేయించారు. పాతపట్నంలో కలమట రమణ తనయుడు సాగర్ కూడా ఇదే పని చేశారు. పలాస-కాశీబుగ్గ మున్సి పాలిటీలో వజ్జ బాబూరావు నేతృత్వంలో టీడీపీ కౌన్సిలర్లు ఇండిపెండెంట్ ఎమ్మెల్సీ అభ్యర్థికి ఓటు వేసినట్లు భావిస్తున్నారు. ఇవి పోను కాపు సామాజికవర్గం నేతలు అధిక శాతం ఉన్నచోట వైకాపా స్థానిక నేతలు కూడా ఇండిపెండెంట్ అభ్యర్థికి ఓటేసినట్లు సమాచారం. వాస్తవానికి ఇండిపెండెంట్గా ఆనెపు రామకృష్ణ బరిలో దిగినప్పుడు అధికార పార్టీ నుంచి దాదాపు కోటి రూపాయల వరకు ఆఫర్ వచ్చింది. నామినేషన్ విత్ డ్రా చేసుకుంటే తమ ఎన్నిక ఏకగ్రీవం అవుతుందన్న ఆశతో న్న అధికార పార్టీ నేతలు కాపు నాయకులతో పెద్ద ఎత్తున రాయబారాలు నడిపారు. కానీ ఆనెపు రామకృష్ణ తలొగ్గలేదు. పైగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడే స్వయంగా ఫోన్ చేసి తమ మద్దతు ఉంటుందని రామకృష్ణకు భరోసా ఇచ్చారు. తెలుగు దేశం సీనియర్ల అంచనా ప్రకారం ఆనెపు రామకృష్ణకు పడిన 108 ఓట్లలో అధిక శాతం వైకాపా నుంచి వచ్చినవే. ఆమదాల వలస నియోజకవర్గ టీడీపీ ఎంపీటీసీలను పార్టీ జిల్లా అధ్యక్షుడు కూన రవి దూరంగా ఉంచారు. దీంతో వారెవరూ పోలింగ్ బూత్ల ఛాయలకే వెళ్లలేదు. వారే ఓటేస్తే ఇండిపెండెంట్ అభ్యర్థికి మరో 16 ఓట్లు ఎక్కువ వచ్చి ఉండేవి. అలాగే రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు అయితే ఏకంగా జిల్లాకు దూరంగా ఉండిపోయారు. ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్ పట్టభద్రుల ఎమ్మెల్సీకి ఓటేశారు తప్ప స్థానిక ఎమ్మెల్సీకి ఉన్న ఓటుహక్కును వినియోగించుకోలేదు తమ్మినేని సీతారాంను వ్యతిరేకించి ఇండిపెండెంట్ అభ్యర్థి ఆనెపు రామకృష్ణ తెలుగుదేశం కోసం పని చేస్తుంటే.. అదే తమ్మినేని సీతారాము "ప్రత్యర్థిగా ఉన్న కూన రవికుమార్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో సహకరించకపోవడానికి కారణాలు ఏమై ఉంటాయో తెలుసుకోవాలని చంద్రబాబుకు లేఖ రాయాలని జిల్లా నేతలు భావిస్తున్నారు. తెలుగుదేశం ఓట్లు పోనూ మిగిలినవి నర్తు రామారావుకు పడాల్సి ఉండగా, తిరిగి వైకాపా ఓట్లే ఇండిపెండెంట్ అభ్యర్థికి పడటంపై ఇప్పుడు వైకాపాలోనూ అంతర్మథనం సాగుతోంది. మెజార్టీ ఓట్లు నర్తు రామారావుకే పడినప్పటికీ వైకాపా ఓట్లలో కొన్ని ఇండిపెండెంట్ అభ్యర్థికి పడటం ఇప్పుడు చర్చనీయాంశమైంది. నర్తు రామారావు గెలుపు సాధారణమే అయినప్పటికీ అధికార పార్టీ ఒత్తిళ్లకు లొంగకుండా, ఆఫర్ను తిరస్కరించి మరీ అధికార పార్టీ ఓటును కొంతవరకు చీల్చగలిగిన ఇండిపెండెంట్ అభ్యర్థిదే నైతిక విజయమన్న చర్చ జరుగుతోంది.

# చెన్నై వాసులు అదృష్టవంతులు

### విశాఖ శారదా పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ స్వరూపానంద స్వామి
### - చెన్నైలో వేడుకగా శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయ మహా కుంభాభిషేకం
### -పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులు

తిరుపతి మార్చి 17 తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారు చెన్నై నగరవాసులను ఆశీర్వదించడానికి ఇక్కడ కొలువుదీరారని విశాఖ శారదా పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ స్వరూపానంద స్వామి సంతోషం వ్యక్తం చేశారు. అమ్మఆశీస్సులు పొందుతున్న చెన్నై వాసులు అదృష్టవంతులని స్వామి చెప్పారు. చెన్నై జిఎన్ చెట్టి వీధిలో టీటీడీ నిర్మించిన శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయ మహాకుంభాభిషేకం శుక్రవారం శాస్త్రోక్తంగా,అత్యంత వేడుకగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శారదా పీఠాధిపతి భక్తులకు అనుగ్రహ భాషణం చేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి, టీటీడీ చైర్మన్ శ్రీ వైవి సుబ్బారెడ్డి,చెన్నై స్థానిక సలహామండలి అధ్యక్ష్యులు శేఖర్ రెడ్డి కృషితో అమ్మవారి ఆలయం అద్భుతంగా నిర్మించారని అన్నారు. ఆలయ నిర్మాణానికి స్థలం విరాళంగా ఇచ్చిన సినీనటి కాంచన,వారి కుటుంబ సభ్యులు అదృష్టవంతులని, వారికి శ్రీ వేంకటేశ్వరస్వామి,శ్రీపద్మావతి దేవి ఆశీస్సులు ఉంటాయని అన్నారు. స్వామివారు ఆంధ్రప్రదేశ్ లో ఉన్నా తమిళులు తమ సొంతదైవంగా భావిస్తారని స్వామి చెప్పారు. తమిళ నాడులో శ్రీ వేంకటేశ్వర స్వామి భక్తులు అధిక సంఖ్యలో ఉన్నారన్నారు. మురుగన్ , శ్రీ వేంకటేశ్వర స్వామి, శ్రీపద్మావతి అమ్మవారి ఆశీస్సులతో తమిళనాడు రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆశీర్వదించారు. దేశంలోని జ్యోతిర్లింగాలు,అష్టాదశ శక్తి పీఠాల్లో కెల్లా తిరుమల శ్రీవారు గొప్ప దేవుడని స్వామి కొనియాడారు. ప్రపంచంలో వేదాలు ఇంకా బతికి ఉన్నాయంటే అది శ్రీవేంకటేశ్వర స్వామి దయేనని, స్వామి వేద పరిరక్షకుడని చెప్పారు. అంతకు ముందు టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ, దేశంలో తిరుచానూరు తరువాత శ్రీ పద్మావతి అమ్మవారు చెన్నై నగరంలోనే కొలువుదీరారని చెప్పారు. స్థలదాత సినీనటి కాంచన వారి కుటుంబసభ్యులు, టీటీడీ స్థానిక సలహామండలి అధ్యక్ష్యులు శేఖర్ రెడ్డి సభ్యుల సహకారంతో శ్రీపద్మావతి అమ్మవారి ఆలయం అద్భుతంగా నిర్మించినట్లు ఆయన తెలిపారు. శ్రీశేఖర్ రెడ్డి మాట్లాడుతూ అమ్మవారి ఆలయ నిర్మాణంలో తాము పాలుపంచుకోవడం అదృష్టమన్నారు. మహా కుంభాభిషేకం అనంతరం భక్తులకు అమ్మవారి దర్శన భాగ్యం కల్పించారు.

టీటీడీ బోర్డు సభ్యులు డాక్టర్ శంకర్, టీటీడీ ఢిల్లీ స్థానిక సలహామండలి చైర్పర్సన్ శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి, జేఈవో శ్రీవీరబ్రహ్మం, ఆగమ సలహాదారు శ్రీశ్రీనివాసాచార్యులు, ఎస్వీబీసీ సిఈవో షణ్ముఖ్ కుమార్,చీఫ్ ఇంజినీర్ శ్రీనాగేశ్వరరావు, ఎన్ఈ లు సత్యనారాయణ,వెంకటేశ్వర్లు, డిప్యూటి ఈవో విజయ కుమార్ , టీటీడీ ధార్మిక ప్రాజెక్టుల ప్రోగ్రామ్ ఆఫీసర్ రాజగోపాలరావు, విజివో మనోహర్, ఈఈ మనోహర్ తో పాటు పలువురు ప్రముఖులు, పెద్ద సంఖ్యలో భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## టీడీపీలోకి కోటంరెడ్డి సోదరుడు

నెల్లూరు, మార్చి 17, వైఎస్ఆర్‌సీపీ రెబల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సోదరుడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి టీడీపీలో చేరనున్నారు. ఈ నెల 24వ తేదీన ఆయన చంద్రబాబు సమక్షంలో పార్టీలో చేరనున్నట్లుగా తెలుస్తోంది. ఇటీవలి వరకూ ఆయన వైఎస్ఆర్‌సీపీ సేవాదళ్ విభాగానికి అధ్యక్షుడిగా ఉన్నారు. అయితే మూడు రోజుల కిందట ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చే?సతూ ఉత్తర్వులు జారీ చేశారు. శ్రీధర్ రెడ్డిని పక్కన పెట్టాలని నిర్ణయించుకున్న తర్వాత గిరిధర్‌ను ప్రోత్సహించాలని వైసీపీ అధిష్టానం అనుకుందని ప్రచారం జరిగింది. అయి తే గిరిధర్ రెడ్డి సోదరుడితో పాటే ఉండటంతో ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. అయితే శ్రీధర్ రెడ్డిపై మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోలేదు.కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తే ఆయన నేరుగా టీడీపీలో చేరే అవకాశం ఉండేది. ఆయన సిట్టింగ్ ఎమ్మెల్యే కాబట్టి ఆయన పార్టీ మారితే అనర్హతా వేటు వేస్తారు. సస్పెండ్ చేస్తే ఆ సమస్య ఉండదు. గిరిధర్ రెడ్డి ఎమ్మెల్యే కాదు కాబట్టి ఆయన టీడీపీలో చేరడానికి ఏ సమస్యా ఉండదు. అందుకే ముందు జాగ్రత్తగా గిరిధర్ రెడ్డిని టీడీపీలో చేరుస్తున్నట్లుగా భావిస్తున్నారు. ఇప్పటికే వైఎస్ఆర్‌సీపీ లో చేరిన టీడీపీ రెబల్ ఎమ్మెల్యేలు నలుగురు ఇదే ఫాలో అయ్యారు. వారి కుటుంబసభ్యులకు వైఎస్ఆర్‌సీపీ కండువా కప్పించారు కానీ.. తాము మాత్రం అధికారికంగా పార్టీలో చేరలేదు. కానీ వారి నియోజకవర్గాల్లో వైఎస్ఆర్‌సీపీ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. సీఎం వైఎస్ జగన్ కు అత్యంత సన్నిహితునిగా పేరు పొందిన కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తన ఫోన్లను ట్యాప్ చేస్తున్నారని.. నియోజకవర్గ అభివృద్ధికి నిధులు ఇవ్వడం లేదన్న కారణంగా అసంతృప్తి కి గురయ్యారు. ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారు. అసెంబ్లీలో కూడా ఆయన ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడారు. 4 ఏళ్ళు సమస్యల పరిష్కారం కోసం తిరిగి తిరిగి విసిగిపోయే గళం వినిపిస్తున్నానని.. మైకు ఇచ్చే వరకూ అసెంబ్లీలో మైక్ అడుగుతూనే ఉంటానని స్పీకర్ పోడియం వద్ద నిరసన తెలిపారు. దీంతో ఆయనను ఈ సెషన్ మొత్తానికి సస్పెండ్ చేస్తున్నట్లుగా ప్రకటించారు. వైసీపీకి దూరం జరిగినప్పుడే 2024 ఎన్నికల్లో తాను తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా ఇదే నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తానని కోటంరెడ్డి ప్రకటించారు. అయితే ఆయన ఇప్పటికీ అధికారికంగా చేరలేదు. ఆ పార్టీ నేతలను కలవలేదు. కానీ నెల్లూరు సమస్యలపై మాత్రం పోరాటం చేస్తున్నారు. అసెంబ్లీ సమావేశాలు అయిపోయిన తర్వాత కూడా ధర్నాలకు ప్లాన్ చేసుకుంటున్నారు.

## పెద్దాపురంలో తాంబూలాలు ఇచ్చేశారా...

కాకినాడ, మార్చి 17, ఏపీలో ఎన్నికలకు ఏడాదికి ముందే వైసీపీ, టీడీపీ అభ్యర్థులకు క్లారిటీ ఇచ్చిన నియోజకవర్గం. ఇక్కడ సిట్టింగ్ ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప. ఆయన టీడీపీ నేత. అధికారపార్టీ వైసీపీకి పెద్దాపురం ఇంఛార్జ్‌గా ఉన్నారు దవులూరి దొరబాబు. ఇద్దరూ ఒకే సామాజికవర్గం. సొంత సెగ్మెంట్ కాకపోయినా.. టీడీపీ అధిష్ఠానం నిర్ణయంతో పెద్దాపురంలో పోటీ చేసి రెండుసార్లు గెలిచారు చినరాజప్ప. ముచ్చటగా మూడోసారి ఆయనే అభ్యర్థి అని ఇటీవలే జిల్లాకు వచ్చిన టీడీపీ అధినేత చంద్రబాబు ప్రకటించేశారు. చంద్రబాబు అలా అన్నారో లేదో ఆ ప్రకటనకు అంతే స్థాయిలో వ్యతిరేకత కూడా వ్యక్తమైంది. ఇప్పుడు వైసీపీ ఇంఛార్జ్ దొరబాబు వంతు వచ్చింది. దీంతో అభ్యర్థుల విషయంలో క్లారిటీ వచ్చినా పెద్దాపురం రానున్న రోజుల్లో పెద్ద పంచాయితీకే వేదిక అవుతుందని అనుకుంటున్నారు. చినరాజప్పను టీడీపీ అభ్యర్థిగా ప్రకటించిన రెండు వారాల వ్యవధిలోనే వైసీపీ నుంచి కూడా ఆ పార్టీ కోఆర్డినేటర్ ఎంపీ మిథున్‌రెడ్డి ఓ ప్రకటన చేశారు. పెద్దాపురం అభ్యర్థి విషయంలో సోషల్ మీడియాలో ప్రచారంలో ఉన్న పేర్లు కరెక్ట్ కాదని.. ఇక్కడ అధికారపార్టీ నుంచి పోటీ చేసేది ఇంఛార్జ్ దొరబాబేనని మిథున్‌రెడ్డి క్లారిటీ ఇచ్చారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ నుంచి తోట వాణి పోటీ చేసి ఓడిపోయారు. ఆమె భర్త మాజీ మంత్రి తోట నరసింహం. తోట దంపతుల్లో ఎవరో ఒకరు వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తారని అనుకున్నా.. మొన్నటి ఓటమి తర్వాత సైలెంట్ అయ్యారు. దాంతో అమెరికా నుంచి వచ్చిన దొరబాబుకు పార్టీ పగ్గాలు ఇచ్చారు. 2009లోనే పీఆర్పీ, 2014లో టీడీపీ టికెట్ కోసం ప్రయత్నించి.. చివరకు 2019లో వైసీపీలో చేరారు దొరబాబు. అప్పుడు కూడా టికెట్ ఆశించినా వైసీపీలో వర్కవుట్ కాలేదు.వైసీపీ నుంచి దొరబాబుతోపాటు మరికొందరి పేర్లు చర్చల్లోకి వచ్చాయి. కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం లేదా ఆయన కుమారుడు.. వీరిద్దరూ కాకపోతే 2014లో పోటీ చేసిన తోట సుబ్బారావు నాయుడు రేస్‌లో ఉండొచ్చని ప్రచారం సాగింది. ఇప్పుడు ఎంపీ మిథున్‌రెడ్డి ప్రకటనతో టికెట్ ఆశించిన నేతలు దొరబాబుకు ఎన్నికల్లో సహకరిస్తారా? తోట దంపతులు మళ్లీ యాక్టివ్ అయితే.. వారి విషయంలో పార్టీ ఏం చేస్తుంది అనేది ప్రశ్నలుగా ఉన్నాయి. టీడీపీలో చినరాజప్ప పరిస్థితి కూడా ఇదే విధంగా ఉంది. ఆయన అభ్యర్థిత్వాన్ని పెద్దాపురంలో టీడీపీలోని గుణ్ణం చంద్రమౌళి, బొడ్డు వెంకటరమణ చౌదిరి వ్యతిరేకిస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. చంద్రబాబు ఎదుటే చినరాజప్ప వద్దని నినాదలు చేసింది వీళ్ల వర్గానికి చెందిన వారేనని చెబుతున్నారు. మొత్తానికి రెండు ప్రధాన పార్టీల శిబిరాల్లో పైకి చెప్పకపోయినా ఓ విధమైన అలజడి మొదలైంది. తమనే అభ్యర్థులుగా ప్రకటించడంతో చిన రాజప్ప, దొరబాబు సంతోషంగా ఉన్నా.. ఆశావహులు.. అసంతృప్త నేతలు ఏం చేస్తారనేది ఉత్కంఠ రేకెత్తిస్తోంది.

## నడిరోడ్డు మీద నరికేసాడు

కాకినాడ కాకినాడలో జిల్లా పరిషత్ సెంటర్ వద్ద కానిస్టేబుల్ హత్య అనే వార్త లో పూర్తి నిజం లేదని కాకినాడ డిఎస్పీ మురళీకృష్ణరెడ్డి అన్నారు. జరిగిన ఘటనపై అయన వివరణ ఇచ్చారు. శుక్రవారంఉదయం రోడ్డు పక్కన వ్యన్ పై కొబ్బరి బొండాలు అమ్ముతున్న పెంటా వెంకట దుర్గాప్రసాద్ దగ్గరకు తన విధుల్లో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎం. చిన్నారావు అక్కడి వెళ్లారు. వ్యాన్ రికార్డులు, వ్యాన్ ఫిట్నెస్ సర్టిఫికెట్, ఇన్సూరెన్స్ వివరాలు గురించి అడిగారు. ఆ సమయంలో ఇద్దరి మధ్య ఘర్షణ జరిగింది. ముందుగా తిట్టుకున్నారు. ఆవేశానికి లోనైన కొబ్బరి బొండాలు వ్యాపారి కొబ్బరి బోండాల కత్తితో అసిస్టెంట్ మోటర్ ఇన్స్పెక్టర్ చిన్నారావును నరికాడు. ఘటన జరిగిన కొద్ది నిమిషాల్లోనే పోలీసులు అక్కడకు చేరుకున్నారు. నిందితుడిని అదుపులో తీసుకున్నారు. తీవ్ర గాయాలపాలయిన అసిస్టెంట్ మోటర్ ఇన్స్పెక్టర్ చిన్నారావును కాకినాడ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ చికిత్స నిమిత్తం తరలించామని అయన అన్నారు.

# కిరణ్ కుమార్ రెడ్డికి వర్గం ఎవరు...

తిరుపతి, మార్చి 17, ఏపీలో బీజేపీని పైకి లేపేందుకు ఆ పార్టీ అగ్రనాయకత్వం నానా తంటాలు పడుతోంది. మొన్నటి వరకు పవన్ కల్యాణ్ వెంట తిరిగిన కమలనాథులు? ఆయన వేరే దిక్కు చూస్తుండటంతో ఇప్పుడు రూట్ మార్చారు. అనూహ్యంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చివరి ముఖ్యమంత్రిగా ఛాన్స్ కొట్టేసిన కిరణ్ కుమార్ రెడ్డిపై బీజేపీ ఫోకస్ పెట్టింది. ఆయన్ను పార్టీలో చేర్చుకుని రెడ్డి యాంగిల్లో నరుక్కు రావాలనే మరో ప్రయోగానికి తెర తీస్తోంది.రాష్ట్ర విభజన తప్పదని తెలిసీ చివరి నిమిషం వరకు సీఎంగా ఉండి? చివర్లో రాజీనామా చేశారు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి. లాస్ట్ బాల్ ఉంది.. లాస్ట్ బాల్ ఉంది అంటూ సమైక్యవాదులను ఊరించి ఉసూరుమనిపించిన ఘనత కిరణ్ కుమార్ రెడ్డిదే. ఆ తర్వాత సమైక్యాంధ్ర పేరుతో పార్టీ పెట్టి చెప్పు గుర్తుతో అభ్యర్థులను బరిలోకి దింపిన కిరణ్ తాను మాత్రం పోటీ చేయలేదు. కనీసం సొంత నియోజకవర్గం పీలేరులో సొంత తమ్ముడిని కూడా ఆయన గెలిపించుకోలేకపోయారు. రాష్ట్ర విభజన తర్వాత కూడా రాష్ట్రం మళ్లీ సమైక్యంగా ఉంటుందని నమ్మించే ప్రయత్నం చేశారు. బెర్లిన్ గోడను కూలగొట్టి తూర్పు, పశ్చిమ జర్మనీలను ఏకం చేశారని చెబుతూ.. ఆ గోడ రాయి ముక్కను తీసుకువచ్చి మరీ చూపించారు.ఆయన చెప్పిందేదీ జరగలేదు. అలాగే ఆయన పార్టీ కూడా ఇప్పుడు లేదు. చెప్పా పెట్టకుండా ఆ పార్టీని మూసేశారు. అన్న మీద ఆశలు వదలుకున్న తమ్ముడు కూడా తమ కుటుంబానికే బద్ధ శత్రువులాంటి చంద్రబాబు దగ్గర చేరిపోయారు. కాంగ్రెస్‌కు బుద్ధిరావాలంటూ చెప్పు గుర్తుతో పార్టీ పెట్టిన కిరణ్ కుమార్ రెడ్డి.. 2018లో



తిరిగి అదే కాంగ్రెస్‌లో చేరిపోయారు. ఆయన చేరడంతో అట్టడుగుకుపోయిన కాంగ్రెస్ లేచి నిలుచుంటుందని ఆ పార్టీలో మిగిలిన వాళ్లు ఆశ పడ్డారు. కాంగ్రెస్‌లో తిరిగి చేరారనే మాటే కానీ ఏ నాడూ పార్టీ కార్యక్రమాల్లో ఆయన పాల్గొంది లేదు. హైదరాబాద్‌లో ఉంటూ నిత్యం గోల్ఫ్ ఆడుకుంటూ కాలం గడుపుతున్న కిరణ్ కుమార్ రెడ్డి? ఇప్పుడు ఏపీ బీజేపీకి అవసరం అయినట్టున్నారు. ఆయన్ను పార్టీలో చేర్చుకోవడం ద్వారా ఏపీలో బీజేపీ విస్తరణకు ఉపయోగం ఉంటుందనే కోణంలో ఆ పార్టీ ఆలోచన చేస్తోందట.

ఏపీలో పార్టీని పైకి లేపేందుకు నానా తంటాలుపడుతున్న కమలనాథులు కొండకు వెంట్రుక వేసినట్టు ? దాదాపు 9 ఏళ్ల నుంచి రాజకీయాలకే దూరంగా ఉన్న కిరణ్ కుమార్ రెడ్డిని నమ్ముకుంటోంది. రాష్ట్రం విడిపోయిన తర్వాత కాపులపై ఫోకస్ పెట్టింది బీజేపీ. ఆ కోణంలో మొదటి అధ్యకుడిగా కన్నా లక్ష్మీనారాయణను, ఆయన తర్వాత ఇప్పుడు సోము వీర్రాజును పెట్టింది. అయినా ఊపు కనిపించడం లేదు. పవన్ కల్యాణ్ తో పొత్తు పెట్టుకుని పైకి ఎగబాకాలని చూసినా?. అది ఫలించేలా కనిపించకపోవడంతో ఇప్పుడు రెడ్డి యాంగిల్ లో తాజా ప్రయత్నాలు చేస్తోంది.నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి, ఒకసారి చీఫ్ విప్‌గా.. ఇంకోసారి స్పీకర్‌గా.. దాదాపు మూడేళ్లకుపైగా సీఎంగా పని చేసిన కిరణ్ కుమార్ రెడ్డికి అటు ఏపీలోగానీ.. ఇటు తెలంగాణలోగానీ సొంత వర్గమే లేదని అంటారు. వైఎస్ మరణం తర్వాత పెద్ద దిక్కుగా ఉంటారని అధిష్ఠానం సీఎంగా ఎంపిక చేసిన రోశయ్య స్థానంలో అనూహ్యంగా ముఖ్యమంత్రి అయ్యారు కిరణ్. కనీసం మంత్రిగా కూడా అనుభవం లేకున్నా?. ఏకంగా సీఎం పదవిని ఇచ్చిన సోనియాపట్ల కృతజ్ఞత కూడా లేకుండా కాంగ్రెస్‌పార్టీ కష్టాల్లో ఉన్న సమయంలో వదిలేసి పోయారనే విమర్శలు ఎదుర్కొన్నారు కిరణ్. మరి.. కిరణ్ కుమార్ రెడ్డి ద్వారా బీజేపీ ఏం ఆశిస్తోందో ఏమో కానీ?. ఆయన ద్వారా ఆ పార్టీ ఏం సాధిస్తోందోనన్న సందేహాలు మాత్రం అన్ని పార్టీల నేతల్లో ఉన్నాయి.

## టీచర్స్ కోటాలో ఎంవీ రామచంద్రారెడ్డి గెలుపు

కడప, మార్చి 17, కడప– అనంతపురం – కర్నూలు జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఎం.వి.రామచంద్రారెడ్డి విజయం సాధించారు. అనంతపురం నగరంలోని జేఎన్టీయూ కళాశాలలో కడప– అనంతపురం– కర్నూలు జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ లో భాగంగా గురువారం ఉదయం 08:00 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టగా, శుక్రవారం తెల్లవారుజామున 04 గంటల వరకు నిర్వహించారు. మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో ఏ అభ్యర్థికి సరైన మెజార్టీ దక్కకపోగా, అనంతరం ఎలిమినేషన్ ప్రక్రియ చేపట్టి 169 ఓట్ల తేడాతో ఎం.వి.రామచంద్రారెడ్డి (వైసీపీ మద్దతు) గెలిచినట్లుగా జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ ప్రకటించారుఈ కౌంటింగ్ లో ఒంటేరు శ్రీనివాసులరెడ్డికి 10,618 ఓట్లు రాగా, ఎం.వి.రామచంద్రారెడ్డికి 10,787 ఓట్లు వచ్చాయని తెలిపారు. అధికారికంగా ఎన్నికల కమిషన్ అనుమతి పొందిన అనంతరం ఎం.వి.రామచంద్రారెడ్డి గెలుపుని ప్రకటించడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ తెలిపారు.తూర్పు రాయలసీమ టీచర్ ఎమ్మెల్సీ స్థానంలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి విజయం సాధించారు. రెండో ప్రాధాన్యత ఓట్లతో పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి గెలుపొందారు. సుమారు 2వేల ఆధిక్యంతో విజయం సాధించారు.స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్ఆర్ సీపీ అభ్యర్థులే గెలిచారు. మొత్తం 9 స్థానాలనూ కైవసం చేసుకుంది. వీటిలో 5 స్థానాల్లో వైఎస్ఆర్ సీపీ అభ్యర్థులే ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. ఎన్నికలు జరిగిన మిగతా 4 స్థానాల్లోనూ వైఎఎస్ఆర్ సీపీ అభ్యర్థులే విజయం సాధించారు.ఇటు ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానంలో నాలుగు రౌండ్లు పూర్తయ్యేసరికి టీడీపీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావు ఆధిక్యంలో ఉన్నారు. సమీప ప్రత్యర్థి, వైసీపీ నుంచి పోటీ చేసిన సీతంరాజు సుధాకర్‌పై ఆయన 18,371 ఓట్ల భారీ ఆధిక్యంలో కొనసాగుతున్నారు.టీచర్స్ కోటాలో ఎంవీ రామచంద్రారెడ్డి గెలుపు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మూడు రౌండ్లు పూర్తయ్యేసరికి వైఎస్ఆర్ సీపీ అభ్యర్థి వెన్నపూస రవీంద్ర రెడ్డి 1,943 ఓట్ల ఆధిక్యంలో ఉన్నారు. మూడు రౌండ్లలో రవీంద్ర రెడ్డికి 28,872 ఓట్లు రాగా.. టీడీపీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డికి 26,929 ఓట్లు వచ్చాయి. తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా టీడీపీనే ముందంజలో ఉంది. అక్కడ 3 రౌండ్లు పూర్తయ్యేసరికి టీడీపీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ 9,558 ఓట్ల ఆధిక్యంలో ఉన్నారు. మూడు రౌండ్లలో శ్రీకాంత్‌కు 49,173 ఓట్లు వచ్చాయి. వైసీపీ అభ్యర్థి శ్యామ్‌ప్రసాద్ రెడ్డికి 39,615 ఓట్లు వచ్చాయి

## తడిచి ముద్ద అయిన ఏపీలోని పలు జిల్లాలు..!!

అమరావతి, మార్చి17(ఆర్ఎన్ఎ): రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇవ్వాళ భారీ వర్షం కురిసింది. పలు జిల్లాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షం పడింది. తెలంగాణలోని వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో వడగండ్లు పడ్డాయి. ఏపీలో రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు విస్తారంగా కురిశాయి. రాయలసీమలోని అన్నమయ్య రాయచోటి, ప్రకాశం జిల్లాల్లో పిడుగుపాటుకు ఇద్దరు వ్యక్తులు మరణించారు. మరి కొందరు గాయపడ్డారు. తమిళనాడు ఉత్తర ప్రాంతం నుంచి కర్ణాటక మీదుగా కొంకణ్ తీరం వరకూ అల్పపీడన ద్రోణి ఏర్పడింది. సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తున ఇది విస్తరించింది. దీని ప్రభావంతో రెండు రోజులుగా పలుచోట్ల వర్షాలు కురుస్తున్నాయి. కర్ణాటకలో చిక్‌మగళూరు, చామరాజనగర జిల్లాలు, మంగళూరులో ఓ మోస్తరు నుంచి భారీవర్షం కురిసింది. బెంగళూరులో కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షం పడింది. ఈ ద్రోణి మరింత విస్తరించింది. కర్ణాటక, తమిళనాడుకు ఆనుకుని ఉండే రాయలసీమ జిల్లాలపై ప్రభావాన్ని చూపింది. అన్నమయ్య రాయచోటి, కడప జిల్లాల్లో భారీ వర్షం కురిసింది. అటు ఉత్తరాంధ్రలోని పాడేరు, అరకు, పార్వతీపురం ఏజెన్సీ ప్రాంతాల్లోనూ వర్షం కురిసింది. అరకులో అత్యధిక వర్షపాతం నమోదైనట్లు భారత వాతావరణం కేంద్రం తెలిపింది. అన్నమయ్య జిల్లా వాల్మీకిపురం మండలంలో ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురిసింది. పిడుగు పడటంతో జహంగీర్ బాబా అనే వ్యక్తి మరణించాడు. మరో నలుగురికి గాయాలయ్యాయి. ప్రకాశం జిల్లా గోళ్లవిడిపిలో పిడుగు పడటంతో నరసింహులు అనే రైతు మృతి చెందాడు. మరో ఇద్దరికి గాయాలయ్యాయి. కాగా– ఉపరితల ద్రోణి ప్రభావంతో మరో మూడు రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని ఏపీ విపత్తు నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలిపారు. కొన్ని చోట్ల పిడుగులు పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షం పడే సమయంలో చెట్ల కింద నిల్చోవద్దని పేర్కొన్నారు. శనివారం నాడు శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాల్లో అక్కడక్కడ ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని తెలిపారు. ఆదివారం కూడా అదే పరిస్థితి ఉంటుందని వివరించారు.

# ఉగాదికి సామూహిక గృహాల లేనట్టేనా

శ్రీకాకుళం, మార్చి 17, సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమం మరోసారి వాయిదా పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే ఈ కార్యక్రమం ఒకసారి వాయిదా పడింది. తొలి విడతలో రాష్ట్ర వ్యాప్తంగా ఐదు లక్షల గృహాల నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా ప్రభుత్వం నిర్ణయించుకుంది. గతేడాది డిసెంబర్ 21న వీటిలో సామూహిక గృహ ప్రవేశాలు చేపట్టాలని తొలుత అనుకుంది. అప్పటికి లక్ష్యంలో 39.32 శాతం ఇళ్లు మాత్రమే పూర్తయ్యాయి. దీంతో, గృహ ప్రవేశాల కార్యక్రమాన్ని ప్రభుత్వం వాయిదా వేసింది. ఉగాది నాటికైనా ఇవి పూర్తయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించింది. ఈ నెల 22న ఉగాది నేపథ్యంలో సామూహిక గృహ ప్రవేశాలు నిర్వహించాలని నిర్ణయించింది. ఆ మరుసటి రోజు ఎమ్మెల్యే కోటాలో ఏడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. మార్చి 25వ తేదీతో ఎన్నికల ప్రక్రియ ముగియనుంది. దీంతో, అప్పటివరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉండనుంది. ఈ నేపథ్యంలో గృహ ప్రవేశాల కార్యక్రమం వాయిదా పడొచ్చన్న చర్చ సాగుతోంది. మరోవైపు ఈ కార్యక్రమంపై ఎక్కడా ఎటువంటి కదలికా కనిపించడం లేదు. లక్ష్యాల పూర్తి, కార్యక్రమం రూపకల్పనపై ప్రభుత్వం నుంచి జిల్లా అధికారులకు ఎటువంటి ఆదేశాలూ రాలేదు. మరో వారం రోజులే మిగిలి ఉండడం, సామూహిక ప్రవేశాలపై అధికార యంత్రాంగాన్ని సంసిద్ధత చేసే పని ఇప్పటి వరకు జరగకపోవడంతో మళ్లీ వాయిదా పడినట్లుగా అంతా భావిస్తున్నారు. నవరత్నాలు–పేదలందరికీ ఇళ్లు (ఎన్‌పిఐ) పథకంలో భాగంగా ప్రభుత్వం 16,60,171 ఇళ్లను మంజూరు చేసింది. ఇందులో ఐదు లక్షల ఇళ్లను 2022 డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యం పెట్టుకుంది. గత డిసెంబర్ 15 నాటికి 1,96,595 ఇళ్లు (39.32 శాతం) మాత్రమే పూర్తయ్యాయి. లక్ష్యం సగం కూడా పూర్తి కాకపోవడంతో గృహ ప్రవేశాల కార్యక్రమాన్ని వాయిదా వేసింది. ఉగాది నాటికైనా పూర్తి స్థాయిలో గృహాలను సిద్ధం చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. మంగళవారం నాటికి 3,07,214 (లక్ష్యంలో 62 శాతం) ఇళ్లు మాత్రమే పూర్తయ్యాయి. వీటిలో ఇంకా సగం ఇళ్లకు విద్యుత్తు సౌకర్యం, తాగునీటి సౌకర్యం పెండింగ్‌లో ఉంది. శ్రీకాకుళం జిల్లాలో 33,241 మందితో సామూహిక గృహ ప్రవేశాలు చేయించాలని లక్ష్యంగా నిర్ణయించారు. ఇప్పటివరకు 22,032 ఇళ్లు మాత్రమే పూర్త య్యాయి. వాటిలో సుమారు 11 వేల ఇళ్లకు మాత్రమే విద్యుత్తు సౌకర్యం, సుమారు పది వేల ఇళ్లకు మాత్రమే తాగునీటి సౌకర్యం కల్పించారు. రాష్ట్రంలో పది జిల్లాల్లో 50 శాతంలోపే ఇళ్లు పూర్తయ్యాయి. వాటిలో అనంతపురం, పల్నాడు, వైఎస్ఆర్, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, అల్లూరి సీతారామరాజు జిల్లాలు ఉన్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లాలో 1,814 ఇళ్లకుగానూ రెండు ఇళ్లు మాత్రమే పూర్తయ్యాయి. ప్రభుత్వం ఇంటి నిర్మాణానికి ఇస్తున్న రూ.1.80 లక్షలు ఏ మాత్రమూ సరిపోకపోవడంతో లబ్ధిదారులు ముందుకు రాలేదు. జిల్లా సమీక్షా సమావేశాల్లో మంత్రులు సైతం ఇంటి నిర్మాణ ఖర్చును పెంచాలని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం లేకపోయింది. నివాస యోగ్యంలేని చోట ఇళ్ల స్థలాలు ఇవ్వడం వంటి కారణాలతో కొందరు ఇళ్ల నిర్మాణాలు చేపట్టలేదు. ఇళ్లు నిర్మించకపోతే పట్టాలు వెనక్కి తీసుకుంటామని అధికారులు, గ్రామ/వార్డు వలంటీర్లు ఒత్తిడి చేయడంతో అయిష్టంగా కొందరుఇళ్ల నిర్మాణం మొదలుపెట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ.1,200 కోట్ల బిల్లులుపెండింగ్‌లోఉన్నట్లుసమాచారం.ప్రభుత్వంసకాలంలోబిల్లులు చెల్లించకోవడం కూడా గృహ నిర్మాణాలు నత్తకడనక సాగడానికి కారణం ఉంది.

## భారీగా పెరిగిన తలనీలాల ధరలు

తిరుమల, మార్చి 17,హిందూ సనాతన సంప్రదాయంలో పుణ్యక్షేత్రాల్లో, పవిత్ర ఆలయాల్లో భక్తులు తలనీలాలను సమర్పించి తమ మొక్కులు తీర్చుకుంటారు. అయితే గత కొంతకాలంగా ఏపీలోని ఆలయాల్లోని క్షురకులు తమకు కూడా మిగతా ఉద్యోగుల మాదిరిగానే జీతం ఇవ్వమంటూ డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో తాజాగా దేవాదాయ శాఖ సంచలన నిర్ణయం తీసుకుంది. తన పరిధిలోకి వచ్చే హిందూ ఆలయాల్లోని తలనీలాల టికెట్ ధరను పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆలయాల్లోని తలనీలాల సమర్పణకు ఇప్పటి వరకూ టికెట్ ధర రూ.25లు ఉండగా ఆ టికెట్ ధర రూ. 40కి పెంచింది. ఇక నుంచి ఆలయాల్లో తలనీలాలను తీసే విధులను నిర్వహించే క్షురకులు కమిషన్ గా రూ. 20 లు ఇవ్వాలని దేవాదాయశాఖ ఇన్‌ఛార్జ్ ముఖ్య కార్యదర్శి ఎం.హరి జవహర్‌లాల్ ఆదేశించారు.వాస్తవానికి ప్రస్తుతం తలనీలాల సమర్పణకు టికెట్ ధర రూ. 25 లు ఉంది. ఈ మొత్తం క్షురకులకే ఇస్తున్నారు. ఇక నుంచి వీరందరికీ కమిషన్ ఇవ్వనున్నామని పేర్కొన్నారు. తలనీలాల ద్వారా వచ్చే మొత్తం ఆదాయాన్ని క్షురకులకే పంచనున్నామని హరి జవహర్‌లాల్ తెలిపారు. అయితే ఆలయాల్లో తలనీలాల ద్వారా వచ్చే ఆదాయం నెలకు రూ.20 వేలకంటే తక్కువగా ఉంటే.. అప్పుడు తలనీలాలను అమ్మడంతో వచ్చే ఆదాయంనుంచి డబ్బులను తీసుకుని మొత్తం ఒకొక్కరికి రూ.20 వేల రూపాయలను చెల్లించనున్నారు. అప్పుడు కూడా క్షురకులకు చెల్లించడానికి ఆదాయం సరిపోకపోతే.. అప్పుడు దేవాలయంలోని ఆదాయంలో 3 శాతం వినియోగించే వీలుని కల్పించారు దేవాదాయశాఖ ఇన్‌ఛార్జ్.



## చనుపాలు గొంతులో అడ్డుపడి చిన్నారి మృతి

తిరువనంతపురం, మార్చి 17, పెళ్లైన దంపతులు పిల్లలు కావాలని కోరుకుంటారు. కాని వారు పుట్టిన కొద్ది రోజులకే చనిపోతే వారి ఆవేదన వర్ణనాతీతం. తన కుమారుడు చనిపోవడంతో తట్టుకోలేని ఓ తల్లి బావిలో దూకి ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపుతోంది. కేరళలాలోని ఇడుక్కి జిల్లాకి చెందిన లిజా(38) అనే మహిళ తన కుమారుడు, భర్తతో కలిసి ఉంటోంది. ఇటీవలే ఆమె మరో మగబిడ్డకు జన్మనిచ్చింది. అయితే రోజులాగానే మంగళవారం రోజున తన కొడుకుకి ఆమె పాలిచ్చింది. అయితే ఆ పాలు గొంతులో ఇరుక్కోవడంతో ఆ పసికందు చనిపోయాడు. దీంతో లీజా కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.పుట్టిన 28 రోజులకే తన కుమారుడు చనిపోవడంతో లిజా తట్టుకోలేకపోయింది. దీంతో తన ఏడేళ్ల రెండో కుమారుడితో కలిసి ఆమె ఇంటి ప్రాంగణంలో ఉన్న ఓ 40 అడుగుల బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. కొడుకు, తల్లి ఇద్దరు చనిపోయినట్లు స్థానికులు గుర్తించారు. వాస్తవానికి లిజా.. అల్కోడే సర్వీస్ కోఆపరేటీవ్ బ్యాంక్ లో మేనేజర్ గా పనిచేసేది. అయితే లిజాకు పుట్టిన మొదటి కొడుకు రెండేళ్ల క్రితం అనారోగ్య సమస్యల వల్ల చనిపోయాడు. ఆ తర్వాత ఆమె మానసికంగా కృంగిపోయింది. మళ్లీ ఇప్పుడు మూడో కొడుకు 28 రోజులకే చనిపోవడం తట్టులేక ఆత్మహత్య చేసుకున్నట్లు ఆమె బంధువులు తెలిపారు.

# దిశ మార్చుకుంటున్న అలలు

కాకినాడ, మార్చి 17, తూర్పు తీరాన ఉన్న హోప్ ఐలాండ్‌కు భవిష్యత్తులో ముప్పు పొంచి ఉందా? అంటే అవుననే అంటున్నారు పర్యావరణ వేత్తలు. కాకినాడ సీ పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో సముద్రంలో తరచూ జరుగుతున్న డ్రెడ్జింగ్ పనులు వల్ల ప్రమాదం పొంచి ఉందని వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అలలు దిశమార్చుకుంటున్నాయని, తీరం కోతకు గురవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.కాకినాడలో 200 ఏళ్ల క్రితం సహజ సిద్ధంగా హోప్ ఐలాండ్ ఏర్పడింది. గోదావరి నదీపాయల్లో యానాం సమీపంలో ఒక పాయ కలుస్తుంది. మరో పాయ కాకినాడ సమీపంలో ఉన్న కోరంగి మడ అడవుల్లోంచి సముద్రంలోకి వెళ్తుంది. ఈ నదీపాయ నుంచి కొట్టుకొచ్చిన మట్టి దిబ్బగా ఏర్పడింది. అలా కాలక్రమంలో కొన్నేళ్లకు ఏర్పడిన దిబ్బే హోప్ ఐలాండ్. సుమారు 2,500 ఎకరాల్లో 16 కిలోమీటర్ల పొడవు, 500 మీటర్ల వెడల్పున ఇది విస్తరించి ఉంది. ఇది కాకినాడ నగరానికి రక్షణ కవచంలా ఉంది. తుపాను, ప్రకృతి విపత్తుల నుంచి కాపాడుతోంది. ఈ దీవిలో మడ అడవులు ఉండటంతో దీనిని వైల్డ్ లైఫ్ ఫారెస్టు అధికారులు పర్యవేక్షిస్తున్నారు.16 కిలోమీటర్ల పొడవు గల ఐలాండ్ దక్షిణ భాగాన సన్నగా మొదలయ్యి, ఉత్తరం వైపు క్రమంగా వెడల్పు పెరుగుతూ వస్తుంది. దీంతో కాకినాడ పోర్టుకు నౌకల రాకపోకలకు ఆటంకం ఏర్పడడంతో కాకినాడ సీ పోర్ట్స్ అధికారులు నిత్యం డ్రెడ్జింగ్ చేపడుతూ ఉంటారు. గోదావరి నుంచి వచ్చే ఇసుక కారణంగా ఐలాండ్ విస్తీర్ణం పెరుగుతూ ఉంటుంది. ఇది పోర్టు కార్యకలాపాలకు అడ్డంకిగా ఉంటుందనే కారణంతో సముద్ర తీరానికి, ఐలాండ్‌కి మధ్య అధికారులు ఏడాదిలో రెండు, మూడు పర్యాయాలు డ్రెడ్జింగ్ చేస్తుంటారు. ఈ డ్రెడ్జింగ్ పనులు జరిగే ప్రాంతానికి వెళ్లేందుకు ఎవ్వరికీ అనుమతులు లేవు. నిబంధనలకు విరుద్ధంగా గుట్టుచప్పుడు కాకుండా సీపోర్ట్స అధికారులు ఈ పనులను కానిచ్చేస్తున్నారు.నిబంధనలకు విరుద్ధంగా లోతుగా డ్రెడ్జింగ్ చేయడం వల్ల సముద్ర కెరటాల స్వరూపం మారుతోందని పర్యావరణ వేత్తలు చెబుతున్నారు. హోప్ ఐలాండ్ పశ్చిమం వైపు పరిధి పెరగకుండా డ్రెడ్జింగ్ చేస్తున్నారు. దీని వల్ల ఉప్పాడ, కొనపాపపేట గ్రామాల్లో సముద్రం కోతకు గురవుతుంది. కెరటాలు దిశ మార్చుకుని కాకినాడ–ఉప్పాడ మధ్య తీరాన్ని తాకుతున్నాయి. ఇక్కడ కెరటాల ఉధృతి కూడా ఎక్కువగా ఉంటోంది. అల్పపీడనాలు, తుపానులు వచ్చినప్పుడు రాకాసి అలలు ఎగసిపడుతూ తీరంలో కోత తీవ్రమవుతోంది. ఏటా ఉప్పాడ తీరం వద్ద పదుల సంఖ్యలో మత్స్యకారుల ఇళ్లు సముద్రంలో కలుస్తున్నాయి. ఐదు దశాబ్దాల కాలంలో కిలోమీటరు మేర తీరం ముందుకు వచ్చింది. ఫలితంగా దాదాపు 1,500 ఇళ్లు, పలు దేవాలయాలు, ప్రభుత్వ భవనాలు సైతం సముద్రంలో కలిసిపోయాయని స్థానిక మత్స్యకారులు చెబుతున్నారు.డ్రెడ్జింగ్ వల్ల హోప్ ఐలాండ్‌తో పాటు సమీపంలో ఉన్న తీర ప్రాంతానికి ప్రమాదం పొంచి ఉంది. దీనిపై గతంలో ఢిల్లోలోని అటవీ, పర్యావరణ శాఖ అధికారులకు ఫిర్యాదు చేశాం. సహజ సిద్ధంగా ఏర్పడిన ఐలాండ్‌ను సంరక్షించుకోవాల్సిన బాధ్యత అందరి పైనా ఉంది. తీర ప్రాంతాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉంది.

## మంత్రి అమర్ నాథ్ పై జనసేన మండిపాటు

అనకాపల్లి స్థానిక బైపాస్ రోడ్ లో గల జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ అనకాపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ పరుచూరి భాస్కరరావు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఆయన మాట్లాడుతూ మచిలీపట్నంలో జనసేన పార్టీ పదో సంవత్సరం ఆవిర్భావ దినోత్సవం లో జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ మన జనసేన పార్టీ కి గౌరవించిన వారితో పొత్తులు పెట్టుకొని చట్టసభల్లో అడుగుపెట్టే విధంగా వెళ్తామని చెప్పారు. దానికి రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ చట్టసభల్లో వెళ్లెందుకు నీకు రెండు పాసులు ఇచ్చి పంపిస్తానని హేళన చేశారు. ఈ మంత్రికి ఎవరు మంత్రి పదవి ఇచ్చారో తెలియదు కానీ కార్పొరేటర్ ఎక్కువ ఎమ్మెల్యే తక్కువ అయిన మంత్రి గుడివాడ చట్టసభలకు వెళ్లాలంటే ఎమ్మెల్యేగా గెలిచి చట్టసభలోకి అడుగు పెట్టాలి అలాంటి తెలియని మంత్రికి రాష్ట్ర మంత్రి పదవి కట్టు పెట్టడం ఈ వైయస్సార్ సిపి పార్టీకి దౌర్భాగ పరిస్థితి వచ్చిందని అన్నారు. 2024 లో జరిగే ఎలక్షన్లో ఇప్పుడు వైయస్సార్ పార్టీకి 151యొక్క సీట్లు వచ్చాయని సంబరపడుతున్నారు అదే ఆ 151 లో ఒకటి తీసేస్తే లాస్ట్ కి 15 సీట్లతో ప్రజలు మీకు బుద్ధి చెబుతారని హితువు పలికారు. ఇప్పుడు ఎమ్మెల్సీ ఎలక్షన్లో టిడిపి పార్టీకి ప్రజలు ఎలా బుద్ధి చెప్పారో రేపు 2024 ఎలక్షన్లో కూడా అదే పరిస్థితి వస్తుందని అన్నారు.

# పవన్ స్ట్రాటజీ వర్క్ అవుటైంది...

విశాఖపట్టణం, మార్చి 17,ఓట్లు చీలకూడదని పవన్ కల్యాణ్ కోరుకున్నట్లుగానే ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితం వచ్చిందని గంటా శ్రీనివాసరావు వ్యాఖ్యానించారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా చూడాలని పవన్ కల్యాణ్ చెప్పిన విషయం ఈ ఎన్నికల్లో రుజువైందని గంటా విశ్లేషించారు. రాజధాని వ్యవహారం సహా వైసీపీ చెప్పిన మాటలకు ప్రజల్లో విశ్వాసం లభించలేదన్నారు. మూడేళ్ల క్రితం దాదాపు 50 ఓటింగ్ సాధించిన వైసీపీ ఇప్పుడు 30శాతంకు పడిపోయిందన్నారు. ఈ ఒరవడి వచ్చే ఎన్నికలకు నాంది అని.. 2024లో టీడీపీదే విజయని ధీమావ్యక్తం చేశారు. ఫలితాల సందర్భంగా విశాఖలో మీడియాతో మాట్లాడారు. గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో ప్రభుత్వ వ్యతిరేకత స్పష్టంగా కనిపించిందని అంటున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులను విజయపథాన నిలిపిన గ్రాడ్యుయేట్ ఓటర్లకు ధన్యవాదాలు తెలిపారు. తాము ఎక్కడా డబ్బులు, కానుకలు పంచలేదని .... ఆరునెలల ముందే అభ్యర్థి పేరును వైసీపీ ప్రకటించినా ప్రయోజనం లేకపోయిందన్నారు. తమ అభ్యర్థిని ఫిబ్రవరి ఒకటిన ప్రకటించామని అన్నారు. ఈ ఎన్నికలు ప్రభుత్వానికి చెంపపెట్టని గంటా అన్నారు. రాబోయే



రోజుల్లో ఇదే ధోరణి కొనసాగుతుందన్నారు. పవన్ కల్యాణ్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీకి మద్దతు ప్రకటించలేదు. కానీ వైసీపీకి మాత్రం ఓటు వేయవద్దని పిలుపునిచ్చారు. పొత్తులో ఉన్న బీజేపీకి కూడా ఓటు వేయమనలేదు. దీంతో పవన్ ఉద్దేశం తెలుగుదేశం అభ్యర్థుల్ని గెలిపించమనే అని.. జనసైనికులు సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారు. వారికి తగ్గట్లుగానే గంటా వ్యాఖ్యలు చేశారు. అయితే.. అసెంబ్లీ ఎన్నికల్లో ఇలాంటి ఫలితాలు రావాలంటే..జనసేనతో పొత్తు ఉంటే మంచిదని గంటా కూడా అనుకుంటున్నారు. అందుకే జనసేనకు క్రెడిట్ ఇచ్చే వ్యాఖ్యలు చేస్తున్నారని అంటున్నారు. గంటా శ్రీనివాసరావు ఇప్పుడు తెలుగుదేశం పార్టీ కార్యక్రమాల్లో మళ్లీ చురుగ్గా పాల్గొంటున్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావుకు మద్దతుగా ప్రచారం కూడా చేశారు. గత ఎన్నికల్లో గెలిచిన తర్వాత గంటా శ్రీనివాసరావు వివిధ కారణాలతో పార్టీకి దూరంగా ఉన్నారు. పార్టీ మారుతారన్న ప్రచారం చాలా కాలం సాగింది. చివరికి వైఎస్ఆర్‌సీపీలోనూ చేరుతారని చెప్పుకున్నారు. కానీ ఈ పార్టీ మార్పు ప్రచారాలపై ఆయన ఎప్పుడూ స్పందించలేదు. కేంద్రం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయం తీసుకున్నప్పుడు తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారు. కానీ స్పీకర్ ఆమోదించలేదు. ఇప్పటికీ ఆ లేఖ స్పీకర్ వద్ద పెండింగ్‌లో ఉంది. అయితే అసెంబ్లీ సమావేశాలకు మాత్రం గంటా శ్రీనివాసరావు హాజరు కావడం లేదు.

# సరిహద్దు రాళ్లను ఏర్పాటు చేయండి

మండల సర్వేయర్లు క్రమశిక్షణతో విధులు నిర్వహించండి
రీసర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టండి
ఈ నెల 25వ తేదీలోగా ఓటర్లను ఆధార్ తో అనుసంధానం పూర్తి కావాలి
రెవెన్యూ అంశాలలో నిర్ధేశించిన లక్ష్యాన్ని చేధించండి..
రెవెన్యూ అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సామూన్, జాయింట్ కలెక్టర్ నిశాంతి

నంద్యాల, క్షేత్రస్థాయిలో మండల సర్వేయర్లు సరిగా కొలతలు వేయడం లేదని, ఏవో కారణాలతో పెండింగ్ లో పెడుతున్నారని ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో సర్వేయర్లు క్రమశిక్షణతో, చిత్తశుద్ధితో పనిచేసి అప్పగించిన సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సామూన్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వైఎస్సార్ సెంటినరీ హాలులో పిఓఎల్ఆర్ రీ సర్వే, ఫారం-6బి, భూసేకరణ, ఇళ్ల పట్టాలు, కోర్టు కేసుల సత్వర పరిష్కారం తదితర రెవిన్యూ అంశాలపై జాయింట్ కలెక్టర్ టి.నిశాంతితో కలిసి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సామూన్ మాట్లాడుతూ జిల్లాలో రీ సర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టి నిర్ణీత గడువులోగా నాణ్యతతో పూర్తి చేయాలని మండల సర్వేయర్లను, ల్యాండ్ అండ్ సర్వే ఎడి శ్రీరామ్ ను ఆదేశించారు. సర్వేప్రక్రియలో మండల సర్వేయర్లు అసాధారణ రీతిలో ఆలస్యం చేస్తున్నారని, అనవసరంగా పెండింగ్ లో పెడుతున్నారని ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో అవినీతికి ఆస్కారం లేకుండా క్రమశిక్షణతో పనిచేయాలన్నారు. సర్వే పూర్తి అయిన పనులకు వాస్తవ నివేదికలు అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. సర్వే ప్రక్రియలో హద్దులను గుర్తించి సరిహద్దు రాళ్లు పాతేందుకు పకడ్బందీ ప్రణాళిక రూపొందించాలని ల్యాండ్ అండ్ సర్వే ఏడిని ఆదేశించారు. డివిజన్ స్థాయిలో గ్రామ సర్వేయర్లు, వీఆర్వోలకు రీ సర్వే ప్రక్రియపై పూర్తిస్థాయి శిక్షణ, అవగాహన ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని జేసిని సూచించారు. జిల్లాలో పెండింగ్ ఉన్న 4,88,440 మంది ఓటర్లను ఆధార్ తో అనుసంధానం చేసేందుకు పోలింగ్ కేంద్రాల వారిగా బూత్ స్థాయి అధికారులకు రోజువారీ లక్ష్యాలను కేటాయించి లక్ష్యసాధనపై ప్రతిరోజు సాయంత్రం నివేదికలను తనకు అందజేయాలని కలెక్టర్ సంబంధిత ఈఆర్ఓలను కలెక్టర్ ఆదేశించారు. ఇందుకు సంబంధించి అన్ని మండలాల్లో ఫారం-6బి పూర్తి చేసి వారం రోజుల్లో 95 శాతానికి రావాలని కలెక్టర్ సూచించారు. ప్రగతి తక్కువగా ఉన్న మండలాలతో ప్రతిరోజు టెలి కాన్ఫరెన్స్ తీసుకోవాలని జెసిని సూచించారు. ఎఫ్ పిఓఎల్ఆర్ చేపట్టిన సర్వేలో బుధవారంలోగా ప్రగతి చూపాలని కలెక్టర్ ఆదేశించారు.జాయింట్ కలెక్టర్ నిశాంతి.టి మాట్లాడుతూ టాప్-4, టాప్ 10 లో వున్న సర్వీసులకు సంబంధించి వీఆర్వోలు క్షేత్రస్థాయిలో ఎంక్వయిరీ చేసిన రిపోర్టులను తాసిల్దార్లు, ఆర్డీవోలు నిశితంగా పరిశీలించి సిఫారసు చేయాలని ఆమె సూచించారు. పెండింగ్ లో ఉన్న సర్టిఫికెట్ల జారీకి వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు.స్పందన అర్జీల పరిష్కారానికి సంబంధించి తాసిల్దారులు ప్రతిరోజు దృష్టి పెట్టి బియాండ్ ఎస్ఎల్ఏ లో కి వెళ్లకుండా ఎప్పటికిప్పుడు పరిష్కరించాలని ఆమె ఆదేశించారు. కోర్టుల్లో పెండింగ్లో ఉన్న కేసులకు సంబంధించి కంటెంట్ రాకుండా కౌంటర్ ఫైల్ చేయాలని ఆమె ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ పుల్లయ్య, నంద్యాల, డోన్, ఆత్మకూరు ఆర్డీవోలు శ్రీనివాసులు, వెంకట్ రెడ్డి, ఎం దాసు, అన్ని మండలాల తాసీల్దార్లు,కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్ లు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన గురుకుల బాలికల పాఠశాల విద్యార్థులు క్షేమం

మెరుగైన వైద్య సేవలు అందించాం
జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సామూన్





నంద్యాల, నెరవాడ సమీపంలోని తీవ్ర అస్వస్థతకు గురైన ఏపీ గిరిజన గురుకుల బాలికల పాఠశాల విద్యార్థులకు మెరుగైన వైద్య చికిత్సలు అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సామూన్ తెలిపారు. శుక్రవారం నంద్యాల సర్వజన వైద్యశాలలో అస్వస్థతకు గురైన ఏపీ గిరిజన గురుకుల బాలికల పాఠశాల విద్యార్థులను కలెక్టర్ పరామర్శించారు. ఈ సందర్భంగా కలిసిన మీడియా విలేకరులతో జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సామూన్ మాట్లాడుతూ గురువారం రాత్రి 8-30 సమయంలో విద్యార్థులు వాంతులు, కడుపునొప్పితో అస్వస్థతకు గురైనట్లు సమాచారం రాగానే రెవెన్యూ, ఆరోగ్య అధికారులను అప్రమత్తం చేసి విద్యార్థులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించడం జరిగిందన్నారు.ఫుడ్ పాయిజన్ కారణంగా నెరవాడ ఏపీ గిరిజన గురుకుల బాలికల పాఠశాల విద్యార్థులు 44 మంది అస్వస్థతకు గురయ్యారని...ప్రస్తుతం విద్యార్థులందరూ క్షేమంగా వున్నారని వీరిలో 31 మంది డిశ్చార్జ్ అయ్యారని మిగిలిన 13 మంది విద్యార్థులను కూడ ఈ రోజు సాయంత్రం డిశ్చార్జ్ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆహార పదార్థాలు లేదా త్రాగు నీటి వల్ల అస్వస్థతకు గురయ్యారనే అంశాలపై శాంపిల్స్ ను ఫోరెన్సిక్ ల్యాబ్ కు పంపామని రిపోర్టులు రాగానే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. అంతకుముందు అస్వస్థతకు గురైన విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటిస్తూ ఆరోగ్య పరిస్థితులపై బాగోగులను అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ మహబూబ్ బాషా విద్యార్థులకు అందిస్తున్న వైద్య సేవల గురించి కలెక్టర్ కు వివరించారు.

# ప్రమాదం కాదు హత్య

లక్ష్మి మృతి కేసు హత్యగా మార్పు
సి సి ఫుటేజి ఆధారంగా నిర్ధారించిన బద్వేలు పట్టణ పోలీసులు

బద్వేలు బద్వేలు పట్టణం నెల్లూరు రోడ్డు జాతీయ రహదారిలో బుధవారం రాత్రి జరిగిన లారీ ప్రమాదంలో లక్ష్మి 27 అనే వివాహిత అక్కడికక్కడే మృతి చెందిన విషయం పాఠకులకు తెలిసిందే ఇప్పుడు లక్ష్మి మృతిని హత్య కేసుగా మార్పు చేసినట్లు బద్వేలు అర్బన్ సి ఐ వెంకటేశ్వర్లు తెలిపారు బద్వేల్ లోని ఐలమ్మ కాలనీకి చెందిన లక్ష్మి సెల్ ఫోన్ లో మాట్లాడుతూ రోడ్డు దాటుతున్న సమయంలో లారీ కింద పడి అక్కడికక్కడే మృతి చెందింది ఆమె మృతి పై అనేక అనుమానాలు రావడంతో పోలీసులు విచారణ జరిపారు బద్వేల్ పట్టణం సమీపంలోని వల్లలవారిపల్లె గ్రామానికి చెందిన చంద్రశేఖర్ లక్ష్మిని కొంతకాలంగా వేధింపులకు గురి చేసేవాడని సమాచారం ఈ క్రమంలో ఈమె బుధవారం రాత్రి ఇంటి పనుల నిమిత్తం బయటికి రావడం జరిగింది లక్ష్మి తిరిగి ఇంటికి వెళుతున్న సమయంలో రోడ్డుపై చంద్రశేఖర్ ఆమెతో వాదులాటకు దిగాడు ఆ సమయంలో చంద్రశేఖర్ చెయ్యి లక్ష్మికి తగలడంతో ఆమె అతనితో వాదులాటకు దిగింది వాహనాలు రాకపోకలు రద్దీగా ఉన్న సమయంలో ఇరువురు మధ్య వాగ్వాదం జరగడంతో చంద్రశేఖర్ చెయ్యి తగిలి లక్ష్మి లారీ చక్రాల కింద పడిపోయిందని సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు ఈ ఘటనకు సంబంధించి చంద్రశేఖర్ ను అదుపులోకి తీసుకున్నట్లు ఆయన తెలిపారు

# ఆధార్ కార్డుల అప్డేట్ పై ప్రజలకు అవగాహన కల్పించండి

జిల్లా కలెక్టర్ పి. కోటేశ్వర రావు



ఆధార్ కార్డుల అప్డేట్ పై ప్రజలకు పూర్తిగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పి. కోటేశ్వర రావు గారు సచివాలయ సిబ్బందిని ఆదేశించారు.శుక్రవారం కర్నూలు నగరంలోని రామచంద్ర నగర్,శారదానగర్,ఉద్యోగ నగర్, లలోని72వ 73వ మరియు74వ వార్డు సచివాలయలను జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు గారు ఆకస్మికంగా తనిఖీ గావించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆధార్ కార్డుల అప్డేట్ పై ప్రజలకు పూర్తిగా అవగాహన కల్పించి ఆధార్ కార్డుల అప్డేట్ కొరకు సచివాలయంలో ప్రత్యేక క్యాంపింగ్ నిర్వహించి ఆదార్ కార్డులు అప్డేట్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని సచివాలయ సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు.పిఎంజెఏవై కార్డులకు సంబంధించిన వివరాలను వాలంటీర్ల చేత సేకరించి అందరికీ పిఎంజెఏవై కార్డులను అందజేయాలన్నారు. సచివాలయ పరిధిలో ప్రాపర్టీ ట్యాక్స్ వసూలు అవుతున్నాయా వసూలైన పైకమును ప్రభుత్వ ఖజానాకు జమ చేస్తున్నారా అని సిబ్బందిని ఆరా తీయగా ట్యాక్స్ వసూల్ అవుతుందని వసూలు అయిన నగదును ఎప్పటికప్పుడు ప్రభుత్వ ఖాతాకు జమ చేస్తున్నామని సిబ్బంది కలెక్టర్ గారికి తెలియజేశారు.సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో భాగంగా 10 నుండి 19 సంవత్సరాల వయస్సు ఉన్న అమ్మాయిలకు మరియు సచివాలయ పరిధిలో ఉన్న ప్రెగ్నెన్సీ మహిళలకు హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహిస్తున్నారా అని కలెక్టర్ అడ్మిన్ ను అడిగి తెలుసుకున్నారు. సచివాలయ పరిధిలో పారిశుద్ధ్య పనులు ఎలా జరుగుతున్నాయి ఎంతమంది పారిశుద్ధ్య కార్మికులు ఉన్నారు సకాలంలో విధులకు వస్తున్నారా అని కలెక్టర్ అడిగారు అందుకు స్పందించిన సిబ్బంది పారిశుద్ధ్య కార్మికులు వచ్చి వీధులను శుభ్రం చేస్తున్నారని కలెక్టర్ గారికి వివరించారు.వీక్లీ వర్క్ కి సంబంధించిన లిస్ట్ తయారు చేసి వాలంటీర్లకు లిస్ట్ ఇచ్చి పనులు పెండింగ్ లో లేకుండా చూడాలని అడ్మిన్ ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కన్సిస్టెంట్ రిథమ్ కి సంబంధించి ఈ సచివాలయ పరిధిలో ఎన్ని పాఠశాలలు ఉన్నాయని, విజిట్ కి వెళ్ళినప్పుడు ఏవైనా సమస్యలు కనిపిస్తే ఆన్లైన్లో అప్లోడ్ చేస్తున్నారా లేదా అని సచివాలయ సిబ్బందిని ఆరా తీయగా విజిట్ కి వెళ్తున్నామని సమస్యలు కనిపిస్తే ఆన్లైన్ లో అప్లోడ్ చేస్తున్నామని సచివాలయ సిబ్బంది జిల్లా కలెక్టర్ కు వివరించారు.

# హిట్టు కాంబోలు.. అదిరిపోయే ఎంట్రీ!






హిట్టు కాంబో మరోసారి తెరమీదకు వస్తుందంటే చాలు.. ప్రేక్షకులతో పాటు అభిమానులు కూడా తెగ ఎగ్జైట్ అవుతుంటారు. ఎప్పుడెప్పుడు వారి సినిమా వస్తుందా అని తెగ వేచి చూస్తుంటారు. కచ్చితంగా ఆ సినిమా కూడా హిట్టవుతుందని భావిస్తుంటారు. అందుకే బాక్సాఫీసు లెక్కల్ని మార్కెట్ లెక్కల్ని అమాంతం పెంచేస్తాయి. దీనికి హీరోయిన్ డైరెక్టర్ కాంబినేషన్ కూడా అతీతమేం కాదు. వరుస హిట్లు కొట్టిన హీరోహీరోయిన్లకు ఉన్న ఆదరణే.. డైరెక్టర్ హీరోయిన్ కలయికలో రూపొందే చిత్రాలకు ఉ ంటుంది.మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ సినిమాల్లో పూజా హెగ్డే ఎక్కువగా కనిపిస్తుంటుంది. అరవింద సమేత సినిమాతో మొదలైన వీరి హిట్టు కాంబో ఆ తర్వాత అల వైకుంఠపురంతో కొనసాగింది. మూడోసారి ముచ్చటగా.. మహేష్ బాబు సినిమాతో పునరావృతం కాబోతుంది. అయితే ఇది మహేష్ త్రివిక్రమ్ లకు కూడా మూడో సినిమానే. గతంలో అతడు ఖలేజా వచ్చాయి. మరోసారి హిట్టు కొట్టేందుకు సిద్ధమయ్యారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.మజిలీ సినిమాతో సామ్ కు మాంచి హిట్ ఇచ్చిన డైరెక్టర్ శివ నిర్వాణ.. మరోసారి ఖుషి సినిమాతో సామ్ తో కలిసి పని చేస్తున్నాడు. మహానటి తర్వాత సామ్ విజయ్ దేవరకొండ కలిసి నటించబోతున్న రెండో సినిమా ఇది.ఆర్ఎక్స్ 100 సినిమాతో డైరెక్టర్ అజయ్ భూపతి పాయల్ రాజ్ పుత్ కార్తికేయ మంచి హిట్ అందు కున్నా ు. ఆ తర్వాత పాయల్ పలు సినిమాల్లో నటించినా పెద్దగా సక్సెస్ కాలేదు. అజయ్ భూపతి మహా సముద్రం సినిమా కూడా పెద్దగా ఆకట్టుకోలేదు. అజయ్ పాయల్ కాంబోలో 'మంగళవారం' సినిమా రాను ంది. వినూత్నమైన కథాం శంతో ఈ సినిమా రాబోతున్నట్లు తెలుస్తోంది.నాగ్ అశ్విన్ తొలి సినిమా ఎవడే సుబ్రహ్మ ణ్యం. ఇందులో మాళవిక నాయర్ కీలక పాత్రలో కనిపించింది. తర్వాత మహాన టిలోనూ మాళికవ నటించి ంది. ఇప్పుడు వీరిద్దరూ కలిసి ప్రాజెక్టు కె లో పని చేస్తున్నారు.హిట్ సిరీస్ తెరకెక్కించిన శైలేష్ కొలను.. ప్రస్తుతం వెంకటేష్ తోసినిమా చేస్తున్న విషయం తెలిసిందే. హిట్ సినిమా లో నటించిన రుహానీ శర్మను సైంధవ్ లోనూ తీసుకున్నట్లు సమా చారం.

# దసరా సెన్సార్ రిపోర్ట్.. ఎలా ఉండబోతోందంటే?

నేచురల్ స్టార్ నాని హీరోగా నటిస్తున్న దసరా సినిమా మీద చాలా నమ్మకాలు పెట్టుకున్నాడు. తన కెరియర్లోనే మొట్టమొదటి భారీ బడ్జెట్ సినిమా కావడం... అందులోనూ మొదటి పాన్ ఇండియా సినిమా కావడంతో అన్ని తానై వ్యవహరిస్తూ ఈ సినిమాని కేవలం చెన్నై బెంగళూరు త్రివేండ్రం హైదరాబాద్ ముంబై అని కాకుండా నార్త్ లో అనేక ప్రాంతాల్లో ప్రమోట్ చేస్తున్నారు. అలాగే దక్షిణాదిలో కూడా ఇతర సిటీస్ కి కూడా వెళ్లి ప్రమోట్ చేసుకుంటున్నాడు. సుకుమార్ శిష్యుడు శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా నాని కెరియర్లో వన్ ఆఫ్ ది బెస్ట్ మూవీగా నిలిచిపోయే అవకాశం ఉందని ముందు నుంచి ప్రచారం జరుగుతోంది. ఎస్ఎల్వీ శ్రీనివాస్ బ్యానర్ మీద సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న ఈ సినిమాకి సంబంధించి తాజాగా సెన్సార్ పూర్తయింది. సెన్సార్ బోర్డు ఈ సినిమాకు యూ/ఏ సెన్సార్ సర్టిఫికెట్ జారీ చేసింది.మార్చి 30వ తేదీన విడుదల కాబోతున్న ఈ సినిమాకి సంబంధించి డ్యూరేషన్ కూడా ఫిక్స్ అయింది. రెండు గంటల 36 నిమిషాల పాటు ఈ సినిమా సాగబోతోంది. ఇక ఈ సినిమా చూసిన సెన్సార్ సభ్యులు సినిమా ఒక మాస్ మసాలా యాక్షన్ ఎంటర్టైనర్ అని కచ్చితంగా బాక్సాఫీస్ వద్ద హిట్ అయ్యే సూచనలు ఉన్నాయని చెప్పినట్లుగా తెలుస్తోంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన టీజర్ ట్రైలర్ పాటలు కూడా సినిమా ఎలా ఉండబోతుంది అనే విషయం మీద క్లారిటీ వచ్చేసింది.నాని డీ గ్లామర్ లుక్ లో కనపడుతూ ఉండగా ఆయన సరసన హీరోయిన్ గా నటించిన కీర్తి సురేష్ కూడా అదే విధంగా కనిపిస్తోంది. ధరణిగా నాని చేసే యాక్షన్ ఫైట్లు సినిమాకు అదనపు ఆకర్షణగా నిలిచాయని అంటున్నారు. కీర్తి సురేష్ నటన సముద్రఖని క్యారెక్టర్ సినిమాకి అదనపు ఆకర్షణగా నిలవనున్నట్లు తెలుస్తోంది. ఒకరకంగా చూస్తే దసరా సినిమా సెన్సార్ రిపోర్టు సినిమా యూనిట్కు మరింత ఊపు వచ్చేసింది.




# సచిన్ రికార్డును సమం చేసేందుకు.. కోహ్లి, రోహిత్ పోటాపోటీ! అదే జరిగితే ఇద్దరూ..



టీమిండియా దిగ్గజం సచిన్ టెండుల్కర్ రికార్డులు అనగానే మొదటగా గుర్తొచ్చేది సెంచరీలు. తన సుదీర్ఘ కెరీర్లో మాస్టర్ బ్లాస్టర్ వంద శతకాలు సాధించి ఎవరికీ అందనంత ఎత్తులో నిలిచాడు.సచిన్కు చేరువయ్యే క్రమంలో టీమిండియా రన్‌మెషీన్ విరాట్ కోహ్లి ఇప్పటి వరకు 75 సెంచరీలు బాదాడు. సెంచరీల రికార్డుల్లో సచిన్ తర్వాతి స్థానాన్ని ఆక్రమించి సమకాలీన క్రికెటర్లకు సాధ్యం కాని రీతిలో శిఖరాగ్రాన నిలిచాడు.యాక్టివ్ ప్లేయర్లలో ఇంగ్లండ్ మాజీ సారథి జో రూట్- 45, ఆస్ట్రేలియా ఓపెనర్ డేవిడ్ వార్నర్- 45, టీమిండియా రోహిత్‌శర్మ- 43, ఆసీస్ మాజీ సారథి స్టీవ్ స్మిత్-42 కనీసం శతకాల్లో అర్ధ సెంచరీ మార్కు కూడా అందుకోలేకపోయారు. దీంతో సచిన్‌తో పోటీపడే విషయంలో కోహ్లికి పోటినిచ్చే వాళ్లు ఎవరూ లేకుండాపోయారు.అయితే, సచిన్‌కు సంబంధించిన ఓ రికార్డు విషయంలో మాత్రం రోహిత్ శర్మ కోహ్లితో పోటీపడుతున్నాడు. పటిష్ట ఆస్ట్రేలియాపై పరిమిత ఓవర్ల సిరీస్‌లో సెంచరీ చేయడం అంతతేలికేమీ కాదు. అలాంటి కంగారూ జట్టుపై క్రికెట్ దేవుడు సచిన్ వన్డేల్లో మొత్తంగా 9 శతకాలు సాధించాడు. ఇక ఆస్ట్రేలియాతో వన్డేల్లో కెప్టెన్ రోహిత్ శర్మ 8, మాజీ సారథి విరాట్ కోహ్లి 8 సెంచరీలతో సమానంగా ఉన్నారు.తాజాగా మార్చి 17-22 వరకు స్వదేశంలో కంగారూలతో సిరీస్‌లో వీరు శతకం సాధిస్తే సచిన్ రికార్డును సమం చేస్తారు. కాగా వ్యక్తిగత కారణాల దృష్ట్యా ఆసీస్‌తో మొదటి వన్డేకు దూరమైన రోహిత్ మరికొంత కాలం వేచి చూడాల్సి ఉండగా.. టెస్టుల్లో సెంచరీతో ఫామ్‌లోకి వచ్చిన కోహ్లి మరోసారి చెలరేగితే రోహిత్ కంటే ముందే ఈ ఫీట్ అందుకోగలుగుతాడు.ఇక బోర్డర్- గావస్కర్ ట్రోఫీ-2023 సిరీస్ నేపథ్యంలో తొలి టెస్టులో రోహిత్ శర్మ శతకం బాదగా.. ఆఖరిదైన నాలుగో మ్యాచ్‌లో కోహ్లి 186 పరుగులతో చెలరేగిన విషయం తెలిసిందే. అదే ఊపులో తొలి వన్డేలో సెంచరీ బాది ఆసీస్‌పై సచిన్ రికార్డును సమం చేయాలని అభిమానులు కోరుకుంటున్నారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.
PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190